# ఆసియా కప్ విజేతగా భారత్

దక్షిణ కొరియాను 4-1 తేడాతో ఓడించిన భారత్

ఆసియా హాకీ కప్ 2025 సొంతం

వచ్చే ఏడాది ప్రపంచ కప్ పోరుకు కూడా అర్హత




సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM

Telangana

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సోమవారం 08 సెప్టెంబర్ 2025

సంపుటి: 16 | సంచిక: 250

పేజీలు: 08 | వెల: రూ.2:00

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

## ఫసల్ బీమా యోజన మరింతగా విస్తరణ

పాడి, ఆక్వా రంగాలకూ వర్తింపు

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై)ను కేంద్ర ప్రభుత్వం మరింతగా విస్తరించనుంది. ఇప్పటి వరకు ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల సమయంలో

2 లో

## త్వరలోనే జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీ

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రప్ తర్వలో భేటీ కానున్నారు. డొనాల్డ్ ట్రంప్ దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా ఈ భేటీ జరగనున్నట్లుగా తెలుస్తోంది. ఈ సమావేశంలోనే

2 లో

## ట్రంప్‌పై పెరిగిన వ్యతిరేకత

**ఫెడరల్ బలగాల మోహరింపుపై నిరసనలు వీధుల్లోకి వచ్చిన వేలాది మంది**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు వ్యతిరేకంగా దేశ రాజధాని వాషింగ్టన్ డీసీ నిరసనలతో హోరెత్తింది. నగరంలో ఫెడరల్ బలగాలను మోహరించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ శనివారం వేలాది మంది ప్రజలు

2 లో

## జపాన్‌లో రాజకీయ కలకలం..

**ప్రధాని పదవికి షిగెరు ఇషిబా రాజీనామా**

జపాన్ రాజకీయాల్లో పెద్ద ట్విస్ట్.. ప్రధాని పదవికి షిగెరు ఇషిబా రాజీనామా చేశారు. పార్టీలో అంతర్గత విభేదాలకు స్వస్తి పలకాలనే ఉద్దేశ్యంతోనే ఇషిబా ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. దీంతో ఈ విషయం ఇప్పుడు రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తోంది..అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీలో

2 లో

# ట్రంపరి ఆక్షలు..

## శాపంగా ట్రంప్ కొత్త నిబంధనలు

### ఎఫ్1 విద్యార్థి వీసాలలో మార్పులు

మరింత కఠినతరం చేసిన అమెరికా

భారతీయ విద్యార్థులకు మరిన్ని ఇబ్బందులు తప్పవా?




**అమెరికాలో చదువుతున్న, అక్కడికి వెళ్లాలనుకుంటున్న భారతీయ విద్యార్థులకు ఇబ్బందులు మరింత పెరిగే అవకాశం ఉంది. ఎఫ్1 విద్యార్థి వీసాల నిబంధనలలో యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ మార్పులను ప్రతిపాదించడమే దీనికి కారణం. ఇతర దేశాల విద్యార్థుల వీసా దుర్వినియోగాన్ని నియంత్రించడానికి డోనల్డ్ ట్రంప్ ప్రభుత్వం కొత్త నిబంధనలను ప్రతిపాదించిందని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ తెలిపింది.**

సాధారణంగా, చదువుకోవడానికి అమెరికా వెళ్లే విద్యార్థులకు ఎఫ్1 వీసా ఇస్తుంటారు. అంతేకాకుండా ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ ద్వారా వెళ్లే విద్యార్థులకు జే1 వీసా ఇస్తారు.ఇప్పటివరకు, ఈ విద్యార్థి వీసాల కోసం 'డ్యురేషన్ ఆఫ్ స్టేటస్' అనే పద్ధతి ఉండేది. అంటే, ఒక విద్యార్థి అమెరికాలో కోర్సును అభ్యసిస్తున్నంత కాలం, వారి స్టేటస్ 'స్టూడెంట్' గా ఉంటుంది. వారు అన్ని వీసా నియమాలను పాటిస్తే అమెరికాలోనే ఉండగలరు. ఈ 'డ్యురేషన్ ఆఫ్ స్టేటస్' వ్యవస్థను తొలగించాలనే ప్రతిపాదన ఇప్పుడు తీసుకొచ్చారు. విద్యార్థి వీసాల వ్యవధిని 4 సంవత్సరాలకు పరిమితం చేయాలని ప్రతిపాదించారు.దీని తర్వాత కూడా, విద్యార్థి అమెరికాలో ఉండాలనుకుంటే, ఆ వ్యక్తి 'డ్యురేషన్ ఆఫ్ స్టేటస్' పొడిగింపు కోసం దరఖాస్తు చేసుకోవాలి. లేకపోతే, ఈ విద్యార్థులు యునైటెడ్ స్టేట్స్ వదిలి వెళ్లి, మళ్లీ వీసా కోసం దరఖాస్తు చేసుకోవాలి. అంటే బ్యాచిలర్ డిగ్రీని అభ్యసించి, ఆపై మాస్టర్స్ లేదా పీహెచ్‌డీ

మిగతా 2 లో..



# తీరనున్న హైదరాబాద్ వాసుల తాగునీటి కష్టాలు

## ఒకేసారి పలు ప్రధాన ప్రాజెక్టులను శ్రీకారం

- నేడు ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- రూ.8,858 కోట్ల వ్యయంతో ప్రాజెక్టుల ఏర్పాటు
- గోదావరి డ్రింకింగ్ వాటర్ స్కీమ్ ప్రణాళిక
- మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుంచి తాగునీటి జలాలు
- 20 టీఎంసీల నీటిని తీసుకువచ్చే ప్రయత్నం

హైదరాబాద్‌కు తాగునీటి అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకేసారి పలు ప్రధాన ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. మొత్తం రూ.8,858 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టులు, నగరానికి మాత్రమే కాకుండా పరిసర ప్రాంతాలకు కూడా తాగునీటి సరఫరా బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉన్నాయి. మొత్తం రూ.7,360 కోట్లతో చేపట్టిన గోదావరి డ్రింకింగ్ వాటర్ స్కీమ్‌లో మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుంచి 20 టీఎంసీల నీటిని తీసుకొచ్చే ఏర్పాట్లు చేశారు. ఇందులో 2.5 టీఎంసీల నీటిని ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌ల ద్వారా మూసీ నదికి వదిలి పునరుద్ధరిస్తారు. మిగిలిన 17.5 టీఎంసీలు హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం వినియోగిస్తారు. ఈ మార్గంలో ఉన్న ఏడు మధ్యంతర చెరువులు కూడా నిండేలా చర్యలు తీసుకుంటున్నారు. హైబ్రిడ్ అన్యుటీ మోడల్‌లో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టును రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అంతే కాకుండా.. రూ.1,200 కోట్ల వ్యయంతో ఓఆర్ఆర్ డ్రింకింగ్ వాటర్ సప్లై

మిగతా 3 లో..

## సీఎంతో ఫిరాయింపు ఎమ్మెల్యేల భేటీ

**ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులపై చర్చ!**

**తదుపరి కార్యాచరణపై సమాలోచనలు**

**సమావేశానికి గైర్హాజరైన కడియం శ్రీహరి**

తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం మరోసారి వేడెక్కింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు అసెంబ్లీ స్పీకర్ అనర్హత నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వారితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆదివారం

మిగతా 3 లో..

## న్యాయం జరగాలంటే ప్రభుత్వం మారాలేమో!

- నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరిగితే ఊరుకోను
- ప్రభుత్వానికి సైతం వ్యతిరేకంగా పోరాటం చేస్తా..
- మంత్రి పదవి ఇస్తానని అధిష్టానం మాటిచ్చింది
- ఆ పదవి ఇంకొంచెం ఆలస్యమైనా భరిస్తా..
- కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- ప్రభుత్వ తీరుపై రాజగోపాల్ రెడ్డి అసహనం



తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి హాట్ టాపిక్‌గా మారారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన మంత్రి పదవుల్లో ఆయన పేరు లేకపోవడంపై కోమటి రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గ ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తే ప్రభుత్వానికి సైతం వ్యతిరేకంగా

మిగతా 2 లో..

## మోదీ మన దేశానికి శత్రువు

**ట్రంప్- మోదీ మళ్లీ స్నేహితులను కావొచ్చు**

**కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే**

భారత ప్రధాని నరేంద్ర మోదీ మన దేశానికి శత్రువంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. అమెరికా సుంకాల అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్- మోదీ మళ్లీ స్నేహితులను కావొచ్చని వ్యాఖ్యానించారు. మోదీ, ట్రంప్ పరస్పరం ఓట్లు కోరినందున ఒకరికొకరు మంచిగా

మిగతా 3 లో..



# ఈ 15న కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాం
- ఆ హామీ మేరకు 3 బిల్లులు తీసుకొచ్చాం
- అసెంబ్లీలో ఆమోదింపజేసి కేంద్రానికి పంపించాం
- రిజర్వేషన్లు అమలు జరుగకుండా బీజేపీ అడ్డుపుల్ల
- మతం, దేవుడి పేరుతోనే బీజేపీ రాజకీయాలు
- సన్నాహక సమావేశంలో మహేశ్‌కుమార్ గౌడ్
- బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ ప్రత్యేక ఫోకస్
- అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్
- లక్ష మందికి పైగా జనసమీకరణకు ప్రణాళిక
- స్థానిక సమరమే లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులు
- హాజరుకానున్న రాహుల్, ఖర్గే, సిద్ధరామయ్య



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జరుగకుండా బీజేపీ అడ్డుకుంటోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. ఎప్పుడూ మతం, దేవుడి పేరుతోనే బీజేపీ రాజకీయాలు చేస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ నెల 15న కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభను నిర్వహించనున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించి ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. "కామారెడ్డి గడ్డ మీద బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాం. ఆ హామీ మేరకు

మిగతా 3 లో..

# సంపాదకీయం

## రాజకీయ నాయకుల పెన్షన్లు ఎత్తేయాలి

జిఎస్టీ పేరుతో ఒకేదేశం..ఒకే పన్ను అంటూ ఇంతకాలం ప్రజలను పీల్చి పిప్పి చేసేశారు. లబోదిబో మంటున్నా వినకుండా గత దశాబ్దకాలంలో లక్షల కోట్లు లాగేశారు. ఇప్పుడు జిఎస్టీ సంస్కరణలు అంటూ కొంతమేర తగ్గించి చంకలు గుద్దుకుంటున్నారు. జిఎస్టీ ప్రవేశ పెట్టినప్పుడే హేతుబద్దత గురించి అన్ని వర్గాల ప్రజలు నాయకులు అనేక వినతులు చేసినా పెడచెవిన పెట్టారు. అధికారం ఉందికదాని ఇష్టానుసారం పన్నులు పెంచారు. ముక్కుపిండి వసూలు చేశారు. ఆర్థికవృద్ధి మందగించడం, గృహ రుణాలు పేరుకుపోవడం, పొదుపు క్షీణించడం, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ట్రంప్ టారిఫ్‌లే జీఎస్టీ రేట్ల మార్పునకు కారణమని భావించాలి. దేశం ఆర్థిక శక్తిగా ఎదగడానికి పన్నుల విధానం తోడ్పడాలే కానీ, గుదిబండ కాకూడదు. నిజానికి పన్నులు హేతుబద్దంగా ఉండాలి. భారతదేశం లో పేద మధ్య తరగతి ప్రజలే ఎక్కువ. వారి జీవితాలు అంతంత మాత్రమే. వీటిని గుర్తించకుండా 18,28శాతం వరకు జీఎస్టీ పేరుతో వసూళ్లు చేశారు. ఇప్పుడేమో సంస్కరణలు అంటూ ప్రధాని మోడీ మాట్లాడుతున్నారు. స్వాతంత్య్ర దినోత్సవ ప్రసంగంలో జీఎస్టీ సంస్కరణలపై మాట్లాడాను. మా ప్రతిపాదనలకు జీఎస్టీ కౌన్సిల్ అంగీకారం తెలిపింది. ఈ విషయం ప్రజలతో పంచుకోవడం సంతోషంగా ఉంది. జీఎస్టీ సంస్కరణలు పౌరుల జీవితాలను మెరుగుపరుస్తుందని అనడం వంచించడం తప్ప మరోటి కాదు. ఈ సంస్కరణలు ప్రవేశంలోనే ఎందుకు ఆలోచించలేదన్నది ముఖ్యం. ఇన్నాళ్లు ప్రజలు నష్టపోయిన దానికి బాధ్యత ఎవరిది. కరోనా సమయంలో ప్రజలు హాహాకారాలు చేసినా జిఎస్టీ తగ్గించాలని గుర్తుకు రాలేదు. ఓట్ల కోసం పథకాలు ప్రకటించడం, పన్నులు వసూలుచేసి పందేరం చేయడం పాలన కాదు. ప్రజలు స్వేచ్ఛగా పన్నులు కట్టగలిగేలా పన్ను విధానం ఉండాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ కూడా అలాగే ఉండాలి. నల్లడబ్బు రూపంలో డబ్బులు తరలకుండా సరళీకృతపన్ను విధానాలు ఉండాలి. కానీ మోడీ ఇవేవీ ఆలోచన చేయడం లేదు. సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై స్థూలంగా ఒక ప్రతిపాదనను కేంద్రం రూపొందించింది. దీనిపై జీఎస్టీ మండలి ఉమ్మడిగా నిర్ణయం తీసుకుంది. ఆమోదించిన మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు కలుగుతుందని ప్రభుత్వం చెబుతోంది. అంటే ఇంతకాలం వీరంతా నరకం అనుభవించి నట్లుగానే గుర్తించాలి. దేశంలో దసరా, దీపావళికి ముందే పండుగ వస్తోంది. పండుగ సరుకులన్నీ అగ్గువకే అందివస్తాయని అంటున్నారు. నిజానికి మనదేశంలో 5శాతం గరిష్ట పన్నులు విధానం సరిపోతుంది. ప్రతి ఒక్కరూ పన్నులు కట్టేలాగా, అవి దేశ అభివృద్ధికి వినియోగించేలా ఉండాలి. ప్రస్తుత సరళీకరణతో పాలు, పనీర్, బిస్కెట్లు-, సబ్బులు, షాంపూల నుంచి ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, చిన్న కార్లు, బైకుల దాకా ధరలు దిగొస్తాయని అంటున్నారు. ఆరోగ్య, జీవిత బీమా మరింత చేరువ అవుతోంది. ఇంతకాలం జీవితబీమాపైనా జిఎసట్‌ఈ విధించారు. జీవితాబీమాపైనా పన్ను విధించడం ఎత్తేస్తే మంచిది. దసరా నవరాత్రులు ప్రారంభమయ్యే ఈ నెల 22వ తేదీ నుంచి జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి తీసుకువచ్చేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని జీఎస్టీ కౌన్సిల్ బుధవారం పచ్చజెండా ఊపింది. ప్రస్తుతమున్న నాలుగు శ్లాబులు ఇకపై 5శాతం, 18శాతం పన్నురేట్లకే పరిమితం కానున్నాయి. ఆరోగ్య, జీవిత బీమాపై జీఎస్టీ రద్దుతోపాటు- 33 రకాల అత్యవసర మందులపై ప్రస్తుతమున్న 12శాతం పన్నును పూర్తిగా తొలగించారు. నిజానికి కరోనా తరవాత ఔషధాల ధరలు అనూహ్యంగా పెరిగాయి. ఎంతగా అంటే వందనుంచి ఒక్కో ఔషధంపై 500 శాతం వరకు పెరిగింది. ముఖ్యంగా రైతులు, సామాన్య ప్రజల్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. వ్యవసాయం, వైద్య రంగానికి ఊరట కలిగించే నిర్ణయాలకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. జీఎస్టీ ఫైలింగ్‌ను కూడా సరళతరం చేస్తున్నామన్నారు. కొత్త స్లాబ్‌లతో పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలుగుతుందన్న నిర్మలా సీతారామన్ చాలా ఆహార పదార్థాలపై సున్నా శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. పేదలు, సామాన్యులు అధికంగా వాడే వస్తువులపై 5శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. ప్రాణాధార ఔషధాలపై ఎటువంటి పన్ను లేదు. అమెరికా సుంకాల భారం నుంచి కొంత ఉపశమనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశీయ వాణిజ్యాన్ని పరుగు పెట్టించేందుకు, వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహించే దిశగా నిర్ణయాలు తీసుకున్న జీఎస్‌టీ- మండలి.. పండగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చింది. వ్యక్తిగత బీమా పథకాలపై జీఎస్‌టీ- రద్దు చేయడం.. కోట్ల మందికి బీమాను చేరువ చేసేందుకు ఉపయోగపడనుంది. ఇంతవరకు బాగానే ఉన్నా ఔషధరంగంపై కట్టడి చేయాలి. ధరలను పెంచుతున్న ఫార్మా కంపెనీలకు ముకుతాడు వేయాలి. నిర్మాణ రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. అమెరికాను సుంకలపై తిడుతూ మనమే మన ప్రజలపై అత్యధిక సుంకాలను విధించుకోవడం సరికాదు. విమానయానరంగం ప్రజలకు మరింత చేరువ కావాలి. ప్రస్తుత విమాన టిక్కెట్ ధరలను సమీక్షించాలి. ఇందుకు రాజకీయంగా ఖర్చులు తగ్గించు కోవాలి. జీత భత్యాలను తగ్గించాలి. రాజకీయ నాయకుల పెన్షన్లు ఎత్తేయాలి. ఇవన్నీ చేస్తే జిఎస్టీలతో ప్రజలను వేధించడంతగ్గగలదు. రాజకీయ ఖర్చులు, అవినీతి కారణంగా దేశం భ్రష్టుపడుతున్న వేళ సంస్కరణలు ఈ దిశగా సాగాలి. రాష్ట్రాల్లో ఇష్టారీతిన ఉచిత పథకాలు ప్రకటించడం, జిఎస్టీ డబ్బుల కోసం కేంద్రం వద్ద యాచించడం రాష్ట్రాలు మానుకోవాలి. ఇలా చేయడం ప్రజలను పీడించి పన్నులు వేయడం తప్ప మరోటి కాదని గుర్తించాలి.

# ట్రంపరి ఆక్షలు..

మొదటిపేజీ తరువాయి..

చేయాలనుకునే వారు తమ కోర్సులకు ముందే కొత్త వీసా ప్రక్రియ పూర్తి చేయాల్సి




ఉంటుంది. అమెరికాలో చదువుతున్న విద్యార్థులకు మరో ముఖ్యమైన మార్పు ఏమిటంటే, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఇకపై ఒక విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందిన వెంటనే మరొక విశ్వవిద్యాలయానికి బదిలీ కాలేరు. ఎఫ్-1 వీసాలపై ఉన్న విద్యార్థులు తమ మొదటి సంవత్సరం పూర్తి చేసిన తర్వాత మాత్రమే మరొక విశ్వవిద్యాలయానికి బదిలీ కాగలరు.గ్రాడ్యుయేట్ విద్యార్థులు అమెరికాలోకి ప్రవేశించిన తర్వాత వారి ప్రోగ్రామ్ లేదా విశ్వవిద్యాలయాన్ని వెంటనే మార్చుకోలేరు. వీసా జారీ చేసేటప్పుడు వారు వారి ఐ-20 ఫారమ్‌లో సూచించిన ప్రదేశానికి వెళ్లాలి.అంతేకాకుండా, ఒకే స్థాయి బహుళ డిగ్రీలను పొందడం ఇకపై సులభం కాదు. అంటే, అమెరికాను విడిచిపెట్టి కొత్త వీసా కోసం దరఖాస్తు చేసుకోకుండా, ఒక సబ్జెక్టులో మాస్టర్స్ ప్రోగ్రామ్‌ను, తర్వాత మరొకదానిలో మాస్టర్స్ ప్రోగ్రామ్‌ను ఒకదాని తర్వాత ఒకటి చేయడం సాధ్యం కాదు.అంతేకాదు, ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్(ఓపీటీ) తర్వాత విద్యార్థులు తీసుకునే కాల వ్యవధినీ తగ్గించారు. గతంలో ఓపీటీ పూర్తి చేసిన తర్వాత కూడా విద్యార్థులు అమెరికాలో 60 రోజులు ఉండడానికి అనుమతి ఉండేది. ఇప్పుడు ఆ వ్యవధిని 30 రోజులకు తగ్గించాలని ప్రతిపాదించారు. కాబట్టి, లాంగ్వేజ్ స్టడీస్ కోర్సులకు మీరు 24 నెలలు మాత్రమే అనుమతులు పొందుతారు.ఓపెన్ డోర్స్ డేటా ప్రకారం, ప్రస్తుతం అమెరికాలో 11 లక్షలకు పైగా అంతర్జాతీయ విద్యార్థులు ఉన్నారు. వారిలో 3,30,000 మందికి పైగా భారతీయులే. ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదించిన మార్పులను ఆమోదించి, అమలు చేసే వరకు ఎలాంటి సమస్యా ఉండదు. అయితే, నియమాలు అమలైన తర్వాత, వారి వీసా వ్యవధి పరిమితం కావొచ్చు. ఇక, విశ్వవిద్యాలయాలను మార్చుకోలేకపోవడం అనే నిబంధన, ఈ ఆగస్ట్ నెలలో అడ్మిషన్(ఫాల్ అడ్మిషన్) తీసుకునే విద్యార్థులకూ వర్తించే అవకాశం ఉంది. అమెరికాలో మాస్టర్స్ పూర్తి చేసిన తర్వాత ఉద్యోగం లేదా హెచ్-1బీ వీసా పొందని చాలామంది విద్యార్థులు 'సెకండ్ మాస్టర్స్' చేస్తారు. అంటే, వారు రెండో మాస్టర్స్ కోర్సు పూర్తి చేస్తూ అమెరికాలోనే ఉండేవారు.

ఆ ఆప్షన్ ఇప్పుడు తొలగిస్తున్నారు.అంతేకాకుండా, మొదట 5-6 సంవత్సరాలు పట్టే పీహెచ్డీ వంటి ప్రోగ్రామ్‌ల కోసం, ఎఫ్-1 వీసాలపై ఉన్న విద్యార్థులు ఇప్పుడు 4 సంవత్సరాల తర్వాత మళ్లీ వీసా ప్రక్రియ పూర్తిచేయాల్సి ఉంటుంది. అంటే, వీసా రుసుము చెల్లించడం, బయోమెట్రిక్స్ తీసుకోవడం, ఆర్థిక సహాయాన్ని చూపించే పత్రాలను సమర్పించడం వంటి అన్ని ప్రక్రియలు ఉంటాయి. ఈ మార్పులు మొదట 2020లో ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే ప్రతిపాదించారు. కానీ, బైడెన్ ప్రభుత్వం 2021లో ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకుంది. ఇప్పుడు ట్రంప్ ప్రభుత్వం మళ్లీ తీసుకొస్తోంది.

## జపాన్‌లో రాజకీయ కలకలం..

మొదటిపేజీ తరువాయి..

తలెత్తిన అంతర్గత విభేదాల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారని జపాన్ టీవీ ఛానెల్ ఎన్‌హెచ్‌కే తెలిపింది. జులైలో జరిగిన పార్లమెంట్ ఎగువ సభ ఎన్నికల్లో అధికార పార్టీ మరియు దాని భాగస్వామి కొమైటో మెజారిటీ కోల్పోయాయి. 248 సీట్లలో 50 సీట్లు



సాధించాల్సి ఉండగా, కేవలం 47 సీట్లు మాత్రమే వచ్చాయి. గత ఏడాది అక్టోబర్‌లో జరిగిన దిగువ సభ ఎన్నికల్లోనూ పార్టీ ఓడిపోయింది. 1955లో స్థాపితమైన ఈ పార్టీ మొదటిసారిగా రెండు సభల్లోనూ మెజారిటీ కోల్పోయింది. మొదట ఇషిబా పదవిలో కొనసాగుతానని చెప్పినప్పటికీ, పార్టీలో ఒత్తిడి పెరగడంతో రాజీనామా చేశారు. గత ఏడాది సెప్టెంబర్‌లో మాజీ ప్రధానమంత్రి ఫుమియో కిషిద స్థానంలో ఇషిబా పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికై.. 2024 అక్టోబర్ 1న ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ ఎన్నికల్లో 9 మంది పోటీ పడ్డారు, అందులో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. లక్షల మంది పార్టీ సభ్యులు ఓటు వేయడంతో ఇషిబా విజయం సాధించారు. %జ%మాజీ ప్రధానమంత్రి కిషిద పార్టీ కార్యక్రమాల టికెట్ల విక్రయం ద్వారా నిధులు సేకరించి కుంభకోణంలో చిక్కుకున్నారనే ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంలో 80 మందికి పైగా పార్టీ సభ్యులు భాగస్వాములని విమర్శలు వచ్చాయి. దీంతో కిషిద ప్రజాదరణ తగ్గిపోయింది. కేబినెట్‌లోని పలువురు మంత్రులను, పార్టీ కార్యనిర్వాహక సభ్యులను తొలగించి, నిధుల నియంత్రణ కోసం కొత్త చట్టం తెచ్చినప్పటికీ, స్థానిక మరియు పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ ఓడిపోయింది.

# న్యాయం జరగాలంటే ప్రభుత్వం మారాలేమో!

మొదటిపేజీ తరువాయి..

పోరాటం చేస్తానని అన్నారు. తనది కాంగ్రెస్ పార్టీ అయినప్పటికీ.. తామే అధికారంలో ఉన్నప్పటికీ.. నియోజకవర్గానికి, ప్రజలకు అన్యాయం జరుగుతుందంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. గతంలో తమ నియోజకవర్గానికి అన్యాయం జరిగితే ప్రభుత్వం మొత్తం అక్కడికి వచ్చేలా చేశానని ఆయన గుర్తుచేశారు. తనకు మంత్రి పదవి ఇస్తానని అధిష్టానం మాటిచ్చిందని.. ఆ పదవి ఇంకొంచెం ఆలస్యమైనా భరిస్తానని ఆయన అన్నారు. కానీ మునుగోడు ప్రజలకు ఎవైనా అన్యాయం జరిగితే మాత్రం తన పదవికి రాజీనామా చేయడానికైనా తాను సిద్ధంగా ఉన్నట్టు ఆయన చెప్పుకొచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురంలో



ఆదివారం ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమావేశమై చర్చించారు. ట్రిబుల్ ఆర్ ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న చౌటుప్పల్ డివిజన్ (ఉత్తర భాగం) రైతులు తొక్కని గడపలేదని.. ఢిల్లీ పెద్దలను కలిసినా న్యాయం జరగడం లేదని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. దివీస్ యాజమాన్యం కోసం కేసీఆర్ ప్రభుత్వంలో అలైన్‌మెంట్ మార్చారని.. ఇప్పుడు దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారాలంటే ఉత్తర భాగం మారాలని పేర్కొన్నారు. ఉత్తర భాగం మారాలంటే ప్రభుత్వమే మారాలేమో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని అసహనం వ్యక్తం చేశారు. నాకు అన్యాయం జరిగినా ఊరుకుంటా. ప్రజలకు నష్టం జరిగితే ఎంత దూరమైనా వెళ్తాను' అని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రకటించారు. అవసరమైతే ట్రిబుల్ ఆర్ రద్దయినా సరే భూ నిర్వాసితులకు అన్యాయం జరగనివ్వనని తెలిపారు. ఎక్కడికక్కడ ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తే సమస్య పరిష్కారం అవుతుందని సొంత ప్రభుత్వంపై రాజగోపాల్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. 'ప్రజలే నా బలం.. బలగం. వారి కోసం ఎలాంటి పోరాటానికైనా.. అవసరమైతే ఎంత త్యాగం చేయడానికైనా సిద్ధం' అని ప్రకటించారు. దీనికి ప్రజలు కూడా సిద్ధం కావాలని తెలిపారు.

## ఫసల్ బీమా యోజన మరింతగా విస్తరణ

మొదటిపేజీ తరువాయి..

రైతులకు భరోసా కల్పించడానికి ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. కాగా దీనిని పాడి, ఆక్వా రంగాలకూ వర్తింపజేయాలనీ, కోతల తర్వాత కూడా బీమాను కొనసాగించాలని కేంద్రం నిర్ణయించింది. అదే సమయంలో ప్రత్యేక నియంత్రణ సంస్థను ఏర్పాటు చేసి ఈ పథకం అమలు, పర్యవేక్షణ, క్లెయిమ్‌ల చెల్లింపుల్లో కృత్రిమ మేధను ఉపయోగించనున్నారు.ప్రతి సంవత్సరం 4 కోట్ల మంది రైతుల నమోదుతో పీఎంఎఫ్‌బీవై ప్రపంచంలోనే అతి పెద్ద పంటల బీమా పథకంగా గుర్తింపు పొందింది. ప్రీమియం పరంగా చూసుకుంటే ప్రపంచంలోనే ఇది మూడో అతి పెద్దది. ఈ పథకం ప్రారంభంలో తృణ, పప్పుధాన్యాలు, నూనెగింజలు, వార్షిక వాణిజ్య పంటలకే వర్తించేది. అయితే దీనిని పునర్ వ్యవస్థీకరించి వాతావరణ ఆధారిత పంటల బీమా పథకంగా మార్చాక ఉద్యాన (పండ్లు, కూరగాయలు) పంటలనూ చేర్చారు. వర్షపాతం, ఉష్ణోగ్రత, తేమ, మంచు, వడగళ్లు వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో పంటలకు నష్టం వాటిల్లితే ఈ పథకం రక్షణ కల్పిస్తోంది. మొదట్లో పంట రుణాలున్న వారికే ఇది వర్తించేది. కాగా తర్వాత రుణాలు లేని వారిని దీనిలో జత చేశారు. స్థానిక పంటల నష్ట ప్రమాద అంచనాలకు అనుగుణంగా పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం స్వేచ్ఛనిచ్చింది.దిగుబడుల కచ్చిత అంచనాలు, క్లెయిమ్‌ల సత్వర చెల్లింపులకు టెక్నాలజీని అనుసంధానం చేయాలని కేంద్రం నిర్ణయించింది. పంటల రియల్ టైం ఫొటోలు, సమాచార సేకరణ, సాంకేతికత ద్వారా దిగుబడి అంచనా వ్యవస్థ, వాతావరణ సమాచార నెట్‌వర్క్, డేటా సిస్టమ్స్ విధానాలను చేపట్టనుంది. మొత్తం సాగు చేసిన పంట విస్తీర్ణంలో 70% పంట కోత ప్రయోగాల (సీసీఈ) విధానాన్ని, మిగిలిన 30% సాంకేతికతను ఉపయోగిస్తుంది. పంటల మొత్తం విస్తీర్ణం నమోదు, పంట నష్టం అంచనా, క్లెయిమ్‌ల పరిష్కారానికి కృత్రిమ మేధను వాడుతుంది. బీమా చేసిన ప్రతి రైతు గుర్తింపు కార్డును ఇచ్చి, వారి భూమికి జీయో ట్యాగింగ్ చేస్తుంది. పీఎంఎఫ్బీవై వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడంతో సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తుంది. కోతల అనంతరం చాలా మంది రైతులు దిగుబడులను పొలాలు, ఇళ్ల వద్ద నిల్వ చేస్తున్నారు. అకాల వర్షాలతో అవి తడిసిపోతున్నాయి. మార్కెట్ యార్డులకు తీసుకెళ్లినవీ కొట్టుకుపోతున్నాయి. మార్కెట్లలో హెచ్చుతగ్గులతో కొన్నిసార్లు సరకులకు సరైన ధరలు పలకడంలేదు. ఈ సమస్యలను పరిగణలోనికి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం కోతల అనంతరం రైతు మొత్తం పంటను అమ్ముకునే వరకు పథకం వర్తింపజేయాలని నిర్ణయించింది.భారీ వర్షాలు, పిడుగుపాట్లు, వరదలతో రైతలులు పశు సంపదను కోల్పోతున్నారు. మరోవైపు అనుబంధ రంగమైన ఆక్వాకు సైతం నష్టం వాటిల్లుతోంది. ఈ నేపథ్యంలో పశు పోషకులు, మత్స్యకారుల నుంచి వచ్చిన వినతుల మేరకు వ్యవసాయ అనుబంధ రంగాల కేటగిరీలో ఆక్వాకు , పశువులకు ఈ పథకం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## త్వరలోనే జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌తో కూడా సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లుగా కథనాలు వెలువడుతున్నాయి. అయితే, దక్షిణ కొరియా పర్యటనపై ఇంకా పూర్తి నిర్ణయం తీసుకోలేదని వైట్‌హౌస్ అధికారి తెలిపారు. ఈ ఏడాది అక్టోబర్ చివరిలో దక్షిణ కొరియాలో ఆసియా- పసిఫిక్ ఆర్థిక సహకార (ఏపీఈసీ) వాణిజ్య మంత్రుల సమావేశం జరగనుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు ఆయన పరిపాలనాధికారులు ఈ సమ్మిట్‌కు హాజరవుతున్నట్లు సమాచారం. ఈ సమావేశంలోనే జిన్‌పింగ్ కూడా పాల్గొనే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే ట్రంప్-జిన్‌పింగ్‌ల మధ్య ద్వైపాక్షిక భేటీ జరిగే అవకాశం ఉన్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. కాగా, ఇటీవల ట్రంప్, జిన్‌పింగ్ ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ సమయంలోనే అమెరికా అధ్యక్షుడు, ఆయన సతీమణి మెలానియాలను చైనాలో పర్యటించాలని జిన్‌పింగ్ కోరినట్లుగా తెలుస్తోంది. దీనికి ట్రంప్ కూడా అంగీకరించినట్లు సమాచారం. అయితే, ఈ భేటీకి సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన ఇంతవరకు రాలేదు.

ఇక ఈ సమావేశంలో ఉత్తకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌తో కూడా ట్రంప్ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.

అయితే ఈ ఏపీఈసీ సమ్మిట్‌కు కిమ్ హాజరవుతారా అనేది ఇంకా స్పష్టత లేదు. గతవారంలో దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యుంగ్, డొనాల్డ్ ట్రంప్‌ను కలిసి ఈ సమ్మిట్‌కు ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిమ్‌ను కలిసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని లీతో ట్రంప్ పేర్కొన్నట్లు కథనాలు వచ్చాయి. కిమ్‌ని కలిసేందుకు ఎదురుచూస్తున్నని చెప్పారు. అంతేకాకుండా సంబంధాలు మెరుగుపరుచుకుంటామని ట్రంప్ స్పష్టం చేసినట్లు తెలిసింది. ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో భారత ప్రధాని మోదీ, జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ భేటీ అయ్యారు. ఆ తర్వాత పుతిన్, జిన్‌పింగ్‌తో కిమ్ జోంగ్ ఉన్ కూడా భేటీ అయ్యారు. వీరి భేటీపై ట్రంప్ తన అక్కసు కూడా వెళ్లగక్కారు. ఆ మూడు దేశాలకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. పరేడ్ జరుగుతున్న సమయంలో కూడా జిన్‌పింగ్, పుతిన్, కిమ్ కలిసి అమెరికాపై కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

## ట్రంప్‌పై పెరిగిన వ్యతిరేకత

మొదటిపేజీ తరువాయి..

వీధుల్లోకి వచ్చి ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ చర్యను నిరంకుశత్వంగా



అభివర్ణిస్తూ, వెంటనే నేషనల్ గార్డ్ దళాలను వెనక్కి పిలవాలని వారు డిమాండ్ చేశారు. నిరసనకారులు "ట్రంప్ తక్షణమే వెళ్లిపోవాలి", "డీసీకి స్వేచ్ఛ కల్పించాలి", "నిరంకుశత్వాన్ని ఎదిరించండి" వంటి నినాదాలు రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శించారు. ఫెడరల్ ప్రభుత్వ జోక్యాన్ని ఖండిస్తూ, స్థానిక పరిపాలన హక్కులను గౌరవించాలని నినదించారు. ఈ ఆందోళనలతో రాజధాని వీధులు దద్దరిల్లాయి. గత నెలలో వాషింగ్టన్‌లో నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్న కారణంతో అధ్యక్షుడు ట్రంప్ ఫెడరల్ బలగాలను నగరానికి పంపారు. అంతేకాకుండా, స్థానిక మెట్రోపాలిటన్ పోలీస్ విభాగాన్ని కూడా నేరుగా ఫెడరల్ ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువచ్చారు. అయితే, ట్రంప్ చర్యలను ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా తప్పుబడుతున్నారు. ఇది ఫెడరల్ ప్రభుత్వం తన హద్దులు మీరి వ్యవహరించడమేనని, స్థానిక స్వయంప్రతిపత్తిపై దాడి అని వారు విమర్శిస్తున్నారు. అధ్యక్షుడి నిర్ణయం దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపుతోంది.

## రష్యాపై మరిన్ని ట్రంప్ ఆంక్షలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యాపై రెండో దశ ఆంక్షలు విధించడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. వ్లాదిమిర్ పుతిన్‌పై అమెరికా మరింత ఒత్తిడిని పెంచనుంది. ఆదివారం ఎన్‌బిసికి ఇచ్చిన ఇంటర్వ్యూలో అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ మాట్లాడుతూ.. రష్యా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలితేనే పుతిన్‌ను రౌండ్ టేబుల్ చర్చలకు తీసుకురావచ్చని అన్నారు. - అదనపు ఆంక్షలు, చమురు కొనుగోలు చేసే దేశాలపై రెండోసారి సుంకాలు విధించడం ద్వారా రష్యాను కట్టడి చేయాలని ట్రంప్ భావిస్తున్నారు. మరింత కఠినమైన చర్యలు, ఆంక్షలు విధించేందుకు సిద్ధంగా ఉన్నారా అని అడిగిన ప్రశ్నకు, "అవును, నేను సిద్ధంగా ఉన్నాను..." అని డొనాల్డ్ ట్రంప్ బదులిచ్చారు.అంతకుముందు, ఎన్‌బిసికి ఇచ్చిన ఇంటర్వ్యూలో బెస్సెంట్ మాట్లాడుతూ.. "ఉక్రేనియా సైన్యం ఎంతకాలం అని రష్యాను తట్టుకుంటుంది. రష్యా ఆర్థిక వ్యవస్థ ఎంతకాలం మనుగడ సాగిస్తుంది అనే దాని మధ్య పోటీ నెలకొంది. అమెరికా, యూరోపియన్ యూనియన్ రష్యా చమురును కొనుగోలు చేసే దేశాలపై మరిన్ని ఆంక్షలు, ద్వితీయ సుంకాలు విధించాలని భావిస్తుంది. తద్వారా రష్యా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలుతుంది. అది పుతిన్‌ను చర్చలకు వచ్చేలా చేస్తుంది" అని అన్నారు. రష్యా ముడి చమురును ఎక్కువగా దిగుమతి చేసుకునే దేశాలలో ఒకటి భారతదేశం. ట్రంప్ ఇటీవల భారత ప్రధాని నరేంద్ర మోడీతో సన్నిహితంగా మాట్లాడినప్పటికీ, టారిఫ్ మీద వెనక్కి తగ్గడం లేదు. వాషింగ్టన్ ఇప్పటికే మాస్కోతో ఉన్న ఇంధన సంబంధాల కారణంగా భారత్ మీద భారీ సుంకాలు విధించింది. సుంకాలు పెంచుతాం, రెండో దశ ఆంక్షలు విధిస్తే యూరోపియన్ యూనియన్ కలిసి రావాలని ట్రంప్ కోరారు.రష్యాతో యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఉక్రెయిన్ రాజధాని కీవ్ లో భారీ వైమానిక దాడి జరిగింది. ఉక్రెయిన్ వైమానిక దళం ప్రకారం, ఆదివారం రష్యా 810 డ్రోన్లు, మిసైళ్లను ప్రయోగించింది. అధికారులు 747 డ్రోన్లు, నాలుగు క్షిపణులను అడ్డుకున్నామని చెప్పారు. అయినప్పటికీ రష్యా దాడులు విధ్వంసానికి కారణమయ్యాయని అసోసియేటెడ్ ప్రెస్ నివేదించింది.కీవ్‌లోని సెంట్రల్ కేబినెట్ ఆఫ్ మినిస్టర్స్ భవనంపై దాడి జరగడంతో దట్టమైన పొగలు వచ్చాయి అని %ూా% నివేదించింది. ఫిబ్రవరి 2022 తర్వాత రాజధాని కీవ్ లోని ప్రభుత్వ భవనంపై నేరుగా దాడి చేయడం ఇదే మొదటిసారి. నలుగురు మరణించారని, 44 మంది గాయపడ్డారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ ధృవీకరించారు. తాను ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో దాడుల గురించి మాట్లాడానని తెలిపారు. "ఫ్రాన్స్‌తో కలిసి, మేం మా రక్షణను బలోపేతం చేసుకునేందుకు కొత్త చర్యలు తీసుకుంటున్నాం" అని జెలెన్స్కీ %ూా% ద్వారా తెలిపారు.

# పింఛన్ల పెంపును తక్షణం అమలు చేయాలి

– స్పందించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం – 'చల్లో కొల్లూరు – మహా గర్జన'లో మంద కృష్ణ మాదిగ హెచ్చరిక



**హైదరాబాద్, సెప్టెంబర్ 07 (సాక్ష్యం న్యూస్)** ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా పింఛన్ల పెంపును తక్షణం అమలు చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. కొల్లూరులోని బీఆర్జీ ఫంక్షన్ హాల్లో 'చల్లో కొల్లూరు – మహా గర్జన' పేరుతో ప్రజాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, నిరాశ్రయ మహిళలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 21 నెలలు పూర్తయ్యాయన్నారు. ఆయన విజయం కుటుంబం, సామాజిక వర్గం వేసిన ఓట్లు కారణం కాదన్నారు. 55 లక్షల పేద ప్రజలు పింఛన్ పై నమ్మకంతో వేసిన ఓట్లే ఆయన గెలుపునకు కారణమన్నారు. ఎన్నికల ముందు 45 లక్షల మంది పింఛన్దారులు ఉన్నారన్నారు. అప్పటి నుంచి మరో 10 లక్షల మంది అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో దివ్యాంగులకు రూ.6,000, వృద్ధులు, వితంతువులు, నిరాశ్రయ మహిళలు, ఒంటరి మహిళలు రూ.4,000 పింఛన్ అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. గత ప్రభుత్వం నుంచి పెండింగ్లో ఉన్న 10 లక్షల మంది దరఖాస్తుదారులకు కూడా ఈ పరిహారం వర్తిస్తుందని, డిసెంబర్ 9, 2023 నుంచి ఆ డబ్బును నేరుగా పింఛన్దారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని రేవంత్ రెడ్డి స్వయంగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి ఇంత కాలం అయినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని అసెంబ్లీలో గానీ, వెలుపల గానీ ప్రతిపక్ష పార్టీలు, నాయకులు మాట్లాడకపోవడం శోచనీయం అన్నారు. తమ మేనిఫెస్టోలో కూడా రూ.6,000 పింఛన్ హామీ ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీ కూడా దీనిపై ఒత్తిడి చేయడం లేదని విమర్శించారు. ప్రభుత్వానికి తమ వాగ్దానాలను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతిపక్షాలకు ప్రశ్నించే హక్కు ఉందని పేర్కొన్నారు అయినా, అటు అధికార పక్షం, ఇటు ప్రతిపక్షం రెండూ తమ బాధ్యతలలో విఫలమయ్యాయన్నారు. రేవంత్ రెడ్డి పింఛన్లు పెంచలేదన్నారు. కేసీఆర్ డిమాండ్ చేయడం లేదన్నారు. సోనియా గాంధీ పుట్టిన రోజున పెంచిన పింఛన్లు జమ చేస్తామని రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ఓట్లు గెలవడానికి చేసిన రాజకీయ స్టంట్ తప్ప మరేమీ కాదన్నారు. తనను నమ్మి ఆశలు పెట్టుకున్న 55 లక్షల మందికి ద్రోహం చేసినట్టేనన్నారు. ఇది పేద కుటుంబాల నుంచి వచ్చిన పింఛన్దారుల పోరాటం అన్నారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ ఇద్దరికి ఈ బాధ తెలియడం లేదన్నారు. పింఛన్ పై ఆధారపడిన కుటుంబం నుంచి వచ్చిన వాడిని కాబట్టి ఈ బాధను అర్థం చేసుకున్నానన్నారు. అందుకే జూలై 15 నుంచి తెలంగాణాలోని గ్రామగ్రామాన పర్యటిస్తున్నానని తెలిపారు. ఇకపై ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు. తెలంగాణలోని 33 జిల్లాల్లో ధర్నా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ – విజయవాడ రహదారిని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కొల్లూరు గ్రామ అధ్యక్షులు వై ప్రమోద మాదిగ మాట్లాడుతూ చిన్నారుల గుండె సమస్యలపై పోరాటం చేసిన మహానుభావుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. పింఛన్ పెంపును ఇక ఎంత మాత్రం ఉపేక్షించడానికి వీల్లేదన్నారు. ఈ మహా గర్జనలో తెలంగాణ నుంచి భారీగా ప్రజలు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ ఇన్చార్జ్ వీఎస్ రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికల్లో సమస్యలను పరిష్కరించాలి

– నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్





**నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 07( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్‌లోని ముస్లిం స్మశాన వాటికను ఆదివారం నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ పరిశీలించారు. ఇ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ, ముస్లిం స్మశాన వాటికలో చెట్లు కట్ చేసి సమాధులపై పడేయడం వలన సమాధులు నష్టపోయాయని, సమాధి ప్రాంతానికి వెళ్లడానికి కూడా స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నారాయణఖేడ్ సబ్ కలెక్టర్, మునిసిపాలిటీ కమిషనర్ మరియు సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించడంలో విఫలమవుతున్నారని ఆయన పేర్కొన్నారు. కట్ చేసిన చెట్లను తక్షణమే తీసివేసి పచ్చి ముక్కలను తొలగించి, స్మశాన వాటికను శుభ్రం చేయాలని మోహీద్ పటేల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో స్థానికులు అహ్మద్, కుదుస్, మంసూర్, ఇమ్రాన్ తదితరులు కూడా ఉన్నారు.

## లడ్డు వేలం పాట



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 7, సాక్ష్యం న్యూస్** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఆర్ఎస్ ప్లాజా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు తొమ్మిది రోజులపాటు భక్తి శ్రద్ధలతో గణనాధునికి పూజలు, ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా ప్రజలు ఆనందంగా ఆస్వాదించారు ఉత్సవాల చివరి రోజున గణపయ్యకు మహా పూజలు నిర్వహించారు అనంతరం లడ్డు వేలం పాటలు భక్తుల ఉత్సాహంగా నిర్వహించారు ఈ వేలం పాటలో మరిపెడ మండలంలోని అత్యధిక లడ్డు పాటను 60 వేల 116 రూపాయలు పులిచింతల కరుణాకర్ రెడ్డి ఝాన్సీ దంపతులు,సాయిరాం ప్రింటింగ్ ప్రెస్ వారు దక్కించుకున్నారు వారి భక్తి శ్రద్ధలు దాతృత్వం ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ విచార్ మంచ్ సంస్థ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వీసారపు శ్రీపాల్ రెడ్డి, ఆర్ఎస్ ప్లాజా కమిటీ డైరెక్టర్ సత్తిరెడ్డి, నా రెడ్డి సుదర్శన్ రెడ్డి కవిత దంపతులు ,మండల నాయకులు , గంధసిరి బిక్షపతి, పొన్నం వినయ్, కుదురుపాక విష్ణు వర్ధన్ ,రాచకొండ రామచంద్రయ్య, సురేష్ , బండి సుధా, పుప్పాల శ్రీదేవి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు

## వేలంపాటలో ఘననాదుని లడ్డుని దక్కించుకున్న ఎస్ఎస్ అధినేత లక్ష్మణ్ గౌడ్



**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లాపట్టణం యువజన సంఘాల రాష్ట్రఅధ్యక్షుడు కోమ వేణుగోపాల్లో ఎస్ ఎస్ అధినేత లక్ష్మణ్ గౌడ్ శనివారం నాడు పట్టణం లో గణేష్ నిమజ్జనం సందర్భంగా లడ్డు వేలం పాటలో 651000 వేలు రూపాయలకు దక్కించుకున్నారు.ఘననాదుడు ఆ కుటుంబాన్ని ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని,ఘననాధుని లడ్డు దక్కడంతో ఆయన కుటుంబికులు, బందుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కూన వేణు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎల్లంపేట మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

– అధ్యక్షుడిగా దిండిగాల చిన్న వీరన్న – ఉపాధ్యక్షుడు ముచ్చమారి యాకసాయిలు

– ప్రధాన కార్యదర్శి శేరి వీరబాబు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్7 సాక్ష్యంన్యూస్** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఎల్లంపేట గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా దిండిగాల చిన్న వీరన్న, ఉపాధ్యక్షుడిగా ముచ్చమారి యాక సాయిలు, ప్రధాన కార్యదర్శిగా శేరి వీరబాబు, కోశాధికారిగా మానేపల్లి వెంకన్నలను ఎన్నుకున్నారు.అనంతరం పరపతి సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. పరపతి సంఘం అధ్యక్షుడిగా పాటి యాకయ్య, ఉపాధ్యక్షుడిగా ఈర్ల నరసింహ, కార్యదర్శిగా పాటి కిషన్ రావు, కోశాధికారిగా జ్యోతుల రమేష్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు పెద్దలు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడు అరెస్ట్





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 7 (సాక్ష్యం న్యూస్)** సెప్టెంబర్ 1 తారీకు రాత్రి పురుషోత్తమయగూడెం గ్రామ శివారులో జరిగిన బంటు వెంకటమ్మ హత్య కేసులో నిందితుడిని సాగాల వీరన్నను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్.ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. ఉల్లేపల్లి గ్రామానికి చెందిన బంటు వెంకటమ్మ(55) సంవత్సరాలు గౌడ ఈమె రోజువారి కూలీలను పోగు చేసి ఎక్కడ పని ఉంటె అక్కడ కులి పనులు చేపిస్తూ ఉంటుంది. ఈమెకి చాలామంది కూలీలు పరిచయం, ఈమె చుట్టుపక్కల ఉన్న ఊర్లలో కూడా కూలి పనులు చేపిస్తుంది. ఇందులో భాగంగా సుమారు సంవత్సరం కిందట నిందితుడు మృతురాలికి పరిచయం అయ్యిందు. ఒకరి ఫోన్ నెంబర్ ఒకరు తీసుకున్నారు వాళు తరచుగా ఫోన్లో మాట్లాడుకునేవాళ్లు నిందితుడు కూడా కూలి పని చేసుకుంటూ ఉంటాడు.వీళ్ళ పరిచయంలో చనువుగా ఉండటం వాళ్ళు అప్పుడప్పుడు నిందితురాలు వెంకటమ్మ నుండి డబ్బులు అడుక్కునేవాడు అలా పరిచయం ఎక్కువ అయింది. వెంకటమ్మ ఎటైనా బయటికి వెళ్లాలి అనుకున్నప్పుడు నిందితుడు వీరన్న తనని బైక్ పైన తీసుకెళ్లడం, ఇంటి దగ్గర దింపడం జరిగింది. ఈ క్రమంలో నిందితుడు సాగాల వీరన్నకు ఆగస్టు 31వ తేదీన డబ్బులు అవసరం ఉన్నది. నిందితుడు వెంకటమ్మకు ఫోన్ చేసి డబ్బులు అడిగినప్పుడు నేను రేపు బంగ్లాకు వస్తున్నాను రమ్మని నిందితుడుకి చెప్పడం జరుగుతుంది. నిందితుడు తన ఫ్రెండు బైక్ను తీసుకొని మరిపెడ బస్టాండుకు చేరుకొని ఆమెను బండిమీద ఎక్కించుకొని పాతర్లపాడు పురుషోత్తమగుడెం శివారు నేర స్థలానికి చేరుకుంటారు. నిందితుడు మద్యం సేవిస్తుండగా డబ్బులు ఇవ్వాల్సిందిగా అడగగా నా దగ్గర డబ్బులు లేవని వెంకటమ్మ చెప్పడంతో ఆగ్రహానికి లోనై అదే క్రమంలో బీరు సీసన్ పగలగొట్టి ఆమె తలపై దాడి చేశాడని తెలిపారు. అనంతరం ఆమె స్కార్పుతోనే ఆమె గొంతును బిగించి హతమార్చి పక్కనే ఉన్న నీటి గుంటలో పడేసి నగలతో పరారయ్యాడు. కుటుంబ సభ్యులు ఫిర్యాదుతో హత్య కేసును నమోదు చేశారు సిఐ రాజ్ కుమార్ గౌడ్ బృందం హత్య కేసును చాకచక్యంగా వారం రోజుల్లో చేదించడం జరిగింది. మరిపెడ సిఐ రాజకుమార్, ఎస్సై బోలగాని సతీష్, కానిస్టేబుల్ రమేష్, స్వామి వేణు, మహేష్, రమ్య, శాంత, సందీప్ (డ్రైవర్ల)ను డీఎస్పీ కృష్ణ కిషోర్ అభినందించడం జరిగింది.

## ఆన్‌లైన్ గేమింగ్ బిల్ 2025 ప్రోత్సాహం, నియంత్రణ"రక్షణ"

– డిజిటల్ వినోద రంగానికి కొత్త దిశ



భారత పార్లమెంట్ ఆమోదం తెలిపిన ఆన్‌లైన్ గేమింగ్ ప్రోత్సాహం,నియంత్రణ బిల్,2025 దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.వేగంగా పెరుగుతున్న ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమను నియంత్రించి, సృజనాత్మక రంగానికి కొత్త అవకాశాలు కల్పించడం ఈ బిల్లులో ప్రధాన లక్ష్యం.

**బిల్లులోని ముఖ్య అంశాలు..**

నైపుణ్యాధారిత ఇ-స్పోర్ట్స్, ఎడ్యుకేషనల్ %ండ% క్రియేటివ్ గేమ్స్ కి ప్రోత్సాహం.
జూదం,పందేలు,వ్యసనానికి దారితీసే గేమ్స్ పై పూర్తి నిషేధం.
యువత,పిల్లలు,కుటుంబాల ఆర్థిక భద్రత కోసం కఠిన నిబంధనలు.
ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ మండలి (ఓ జి ఆర్ సి) ఏర్పాటు...
గేమింగ్ రంగంలో డేటా ప్రొటెక్షన్, పారదర్శకత కచ్చితంగా పాటించాలి.

బిల్లులోని చట్టపరమైన అంశాలు..

1. లైసెన్స్ తప్పనిసరి,ఏదైనా ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీకి తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. లైసెన్స్ లేకుండా పనిచేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటారు.
2. వయస్సు పరిమితి,18 ఏళ్ల లోపు పిల్లలు మోసపూరిత గేమ్స్ ఆడకుండా కఠినమైన వయస్సు ధ్రువీకరణ విధానం ఉండాలి.
3. జరిమానాలు,నిబంధనలు ఉల్లంఘిస్తే కంపెనీలకు రూ. 50 లక్షల వరకు జరిమానా, లైసెన్స్ రద్దు,అవసరమైతే జైలు శిక్ష కూడా విధించవచ్చు.
4. ప్లేయర్ రక్షణ,ఆటగాళ్ల డబ్బు,డేటా భద్రతకు కంపెనీలు చట్టపరమైన బాధ్యత వహించాలి.డబ్బు మోసం జరిగితే ఆటగాడికి నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది.
5. జ్యుడీషియల్ రివ్యూ,ఈ బిల్లులో తీసుకున్న నిర్ణయాలను హైకోర్టు, సుప్రీంకోర్టుపరిశీలించగలదు
6. ప్రచార నియంత్రణ,గేమింగ్ ప్రకటనలు తప్పుదారి పట్టించేలా,వ్యసనాన్ని ప్రోత్సహించేలా ఉండకూడదు.లైంగిక, మతపరమైన,రాజకీయంగా సున్నితమైన కంటెంట్ నిషేధం.
7. ప్రాంతీయ అధికారాలు.
8. రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా పర్యవేక్షణ హక్కులు ఉంటాయి.కేంద్ర బోర్డు, రాష్ట్ర అధికారాలు కలిసి ఈ రంగాన్ని నియంత్రిస్తాయి.

ప్రభుత్వం ఏమంటోంది..?
ఐటీ శాఖ మంత్రి మాట్లాడుతూ "గేమింగ్ రంగం డిజిటల్ ఎకానమీకి ఒక ముఖ్య బలం. కానీ గ్యాంబ్లింగ్,వ్యసనం, మోసాలు దేశ యువతను తప్పుదోవ పట్టిస్తున్నాయి.ఈ బిల్లుతో ఇన్నోవేషన్ కి ప్రోత్సాహం,హానికరమైన గేమ్స్ కి ఆపేసి సమతుల్యం సాధిస్తున్నాం"అన్నారు.
ప్రజల స్పందన...
యువత "సురక్షిత వాతావరణంలో ఆడుకునే అవకాశం వస్తోంది"అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.
ఇ-స్పోర్ట్స్ ఆటగాళ్లు..
"ఈ బిల్లుతో ఇండియాలో గేమింగ్ ఒక క్రీడా పరిశ్రమ స్థాయికి ఎదగవచ్చు" అని చెబుతున్నారు.కొంతమంది నిపుణులు..చాలా కఠిన నిబంధనలు పెట్టడం వల్ల స్టార్ట్-అప్స్,చిన్న గేమింగ్ కంపెనీలకు భారంగా మారవచ్చు ని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
నిపుణుల విశ్లేషణ...
ఈ బిల్లుతో గేమింగ్ రంగం క్రమబద్ధీకరించబడుతుంది. దేశీయంగా స్టార్ట్-అప్స్ కు కొత్త అవకాశాలు వస్తాయి.భారత్ ప్రపంచ గేమింగ్ మార్కెట్‌లో కేంద్రంగా మారే అవకాశం ఉంది. కానీ,అమలు విధానం సమతుల్యంగా ఉండాలని సూచిస్తున్నారు.
వ్యాసకర్త : కంచర్ల నిశాంత్ కుమార్. అడ్వకేట్,తెలంగాణ హైకోర్టు. 8099030375.

## విద్యార్థులతో ముచ్చటించిన మంత్రులు





**భిక్కనూరు సెప్టెంబర్ 7 సాక్ష్యంన్యూస్** భిక్కనూరు మండలంలోని జంగంపల్లి లో గల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం ఇస్తున్నారా? అదేవిధంగా మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. పాఠ్యప్రణాళిక ఎక్కడి వరకు పూర్తయిందని అడిగి తెలుసుకున్నారు. ఎప్పటి పని అప్పుడే పూర్తి చేసుకొని బుక్స్ క్లియర్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని విజయం దిశగా అడుగులు వేయాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అన్ని రంగాల్లో నైపుణ్యాన్ని పెంచుకోవాలని, ముఖ్యంగా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. విద్యలో క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాతో సత్కరించడం జరిగింది.విద్యార్థులకు విధిగా వైద్య పరీక్షలు నిర్వహించాలని. ఈ కార్యక్రమంలో ఏనుగు రవీందర్ రెడ్డి గురుకుల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

- జిఎస్టిని తగ్గించి భారత దేశ చరిత్రలో

# సంస్కరణలు తెచ్చిన ప్రధాని మోడీకి ధన్యవాదాలు

– భాజపా చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు కైరం కొండ అశోక్





చౌటుప్పల్ సెప్టెంబర్ 07 (సాక్ష్యం )చౌటుప్పల్ మండల కేంద్రంలో నిరుపేదలపై జీఎస్టీ భారం తగ్గించడాన్ని స్వాగతిస్తూ.. ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు కైరం కొండ అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రజల సంక్షేమ పథకాలు, పన్ను భారం తగ్గింపునకు ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని మోడీ ప్రజలకు జీఎస్టీని తగ్గించి దసరా, దీపావళి మోదీ కానుక ఇచ్చారని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు. రైతులకు, మహిళలకు, యువతకుహదేశంలోని అనేక వర్గాల ప్రజలకు తక్కువ ధరకు నిత్యవసర సరుకులు అందించాలని ఉద్దేశంతో జిఎస్టిని తగ్గించి భారత దేశ చరిత్రలోహా సంస్కరణలు తెచ్చినహా ప్రధాని మోడీ,కి ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరపునహా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి , తాటిపాముల శివ కృష్ణ గౌడ్, దూడల బిక్షం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఉ దుగు యాదయ్య గౌడ్,బత్తుల జంగయ్య గౌడ్,చినుకని మల్లేశం యాదవ్, ఉడుగు వెంకటేశం గౌడ్,ఉబ్బు బుచ్చయ్య, కట్ట కృష్ణ, నూనె సహదేవ్, పొట్ట బతిని బాలరత్నం, పర్నే శ్రీనివాసరెడ్డి, పబ్బతి శేఖర్ గౌడ్, లాగ్గొని పాండు గౌడ్, మలిగే వెంకటేశం ,మునగాల ఉపేందర్ రెడ్డి, కడవేరు పందు,ఎల్లంకీ పందు, వెంకట్ రెడ్డి, భాస్కర్, రవీందర్, శ్రీనివాస్, మల్లేష్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 9న ప్రజా సదస్సును జయప్రదం చేయండి

– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎండి జహంగీర్





చౌటుప్పల్ సెప్టెంబర్ 07 (సాక్ష్యం) తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా భువనగిరి దివ్య ఫంక్షన్ హాల్ లో సెప్టెంబర్ 9న ప్రజా సదస్సు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. ఆదివారం చౌటుప్పల్ మండల కేంద్రంలో కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఎం విస్తృతస్థాయి సమావేశం చీరిక సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జాంగిర్ హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటం లో జాకిర్దారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా బానిసత్వంలో మగ్గుతున్న రైతాంగాన్ని, ప్రజలను ఐక్యం చేసి, దాదాపు మూడు వేల గ్రామాలను విముక్తి చేసి, 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన మహోన్నత పోరాటమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం జరుగుతున్న కాలంలో భూస్వాములకు, జాకీర్దారులకు అనుకూలంగా ఉండి సాయుధ పోరాటానికి వ్యతిరేకంగా పనిచేసిన ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ బిజెపి ఇప్పుడు ఓట్ల కోసం ఈ పోరాటాన్ని మతాల మధ్య ఘర్షణగా చిత్రీకరిస్తున్నారని, బిజెపి ప్రభుత్వం తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించే కుట్రలను తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. వాస్తవాలను వక్రీకరిస్తున్న బిజెపి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని.. ప్రజల మధ్యకు తీసుకు వెళ్లడం కోసమే సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 9న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ప్రజా సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రజా సదస్సుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతల సుదర్శన్, బోయ యాదయ్య,మండల కమిటీ సభ్యులు పొట్ట శీను, బోదాస్ వెంకటేశం, జక్కిడి దేవేందర్ రెడ్డి, మీసాల శీను, ఎలమల సంజీవ, చెరుకు లక్ష్మమ్మ, శాఖ కార్యదర్శులు కొంతం శ్రీనివాస్ రెడ్డి, జక్కిడి రమణారెడ్డి,గుండ్ల మహేష్, రత్నం శ్రీకాంత్,నేరేడు మహేష్,బాలగోని బాలరాజు, జంగయ్య, పలసం శంకరయ్య, కంచర్ల రాజు, బాలం నరేష్, ఎల్లయ్య, శంకరయ్య, బాలరాజు, పెంటా రెడ్డి, అంజయ్య, జక్కిడి బాల్ రెడ్డి, బద్దం అంజయ్య, శేఖర్, డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్త దానం

– రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డిఎస్పి కె శివరాం రెడ్డి







నల్లగొండ, సాక్ష్యం జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినం సందర్భంగా మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరంను ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవక్త కరుణ,మానవత్వం, సత్యనిష్ఠలను స్మరించారు. యువత ప్రవక్త అడుగుజాడల్లో నడిచి సమాజానికి సేవ చేయాలని ఆయన సూచించారు. మిలాద్ కమిటీ ప్రతి ఏడాది రక్తదాన శిబిరాలు నిర్వహించి,ఎన్నో ప్రమాదాల బారిన పడ్డ రోగులకు రక్తాన్ని అందించి,రక్త దాతలుగా నిలుస్తున్నారని,మిలాద్ కమిటీ గత15 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షించ దగ్గ విషయం అన్నారు. నల్లగొండలో మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన కమిటీ సభ్యులను డిఎస్పి అభినందించారు. కార్యక్రమంలో నల్లగొండ వన్ టౌన్ సిఐ ఎమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,మిలాత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాధుడికి పూజలు

– భక్తులకు అన్నదాన కార్యక్రమం

– పట్టణ పురవీధులలో పోతరాజుల విన్యాసాలతో వినాయకుడి ఊరేగింపు ఘనంగా స్వామివారి నిమజ్జనం









చౌటుప్పల్ సెప్టెంబర్ 07 (సాక్ష్యం) చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి గాంధీ పార్క్ ఆవరణలో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద ఆదివారం శివాజీ యూత్ ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద వినాయకునికి చివరి రోజు ఘనంగా పూజలు నిర్వహించి, తదనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. తదుపరి వినాయక నిమజ్జన కార్యక్రమం చౌటుప్పల్ పురవీధుల గుండా డప్పుల వాయిద్యాలతో, పోతరాజుల విన్యాసాలతో వినాయక ఊరేగింపు చేసి, నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సాహ కమిటీ అధ్యక్షులు, చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, శివాజీ యూత్ కమిటీ అధ్యక్షుడు గుజ్జుల సురేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాసరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేష్ గౌడ్, మంచికంటి భాస్కర్ గుప్తా, డాకోజీ లక్ష్మీనారాయణ, తాడూరి పరమేష్, రామాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, ఊడుగు వెంకటేష్ గౌడ్, కాసుల వెంకటేశం, మునుకుంట్ల సత్యనారాయణ, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,రాజాపేట అశోక్ గౌడ్, డాక్టర్ మంచికంటి వెంకటేశ్వర్లు, కాట్రగడ్డ శ్రీనివాస్, పోలోజు భాస్కరాచారి, ఎల్లంకి పాండు, జక్కర్తి శేఖర్,బొడ్డు రాజేందర్ రెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా షేక్ చాంద్ పాషా జన్మదిన వేడుక

– ముఖ్యఅతిథిగా బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి

మిర్యాలగూడ డివిజన్ సెప్టెంబర్ 07 (సాక్ష్యం న్యూస్) నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం 29వ వార్డు బంగారుగడ్డ బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడిగా నల్లగొండ జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి హాజరయ్యారు అనంతరం భారీ కే కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. 29 వార్డులో పండగ వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో కోడి అశోక్ సర్కార్ సతీష్ జమీర్ వార్డు సభ్యులు బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



# అభ్యుదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుడికి ఘనంగా పూజలు

– సంబరంగా నిమజ్జన కార్యక్రమం







చౌటుప్పల్ సెప్టెంబర్ 07(సాక్ష్యం ) చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రాంనగర్ లో అభ్యుదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుడి కి నిర్వాహకులు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం కోలాట నృత్యాలతో , డప్పుల వాయిద్యాలతో గణనాథుడి యొక్క శోభాయాత్ర కార్యక్రమం పండుగ వాతావరణం లో సంబరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడు యొక్క పవిత్రమైన లడ్డును, స్వామివారి పట్టు వస్త్రాలను, పవిత్రమైనటువంటి ఫలాలను వేలంపాట వేశారు. లడ్డు వేలం పాటలో 1,80, 000/– రూపాయలకు శివగోని ఇస్తారి మనవళ్లు చెవగొని గణేష్, శ్రావణ్ గౌడ్ కైవసం చేసుకున్నారు. వారిని ఈ సందర్భంగా మండప నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతిరోజు గణనాథుడు యొక్క పూజలో పాల్గొన్న ప్రతి భక్తుడికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంచి కంటి భాస్కర్ గుప్తా, నిర్వాహకులు కళ్లెం నాగరాజుగౌడ్, వర్కాల జయరాం గౌడ్, టి బాబు గౌడ్, వరకల కుమార్ గౌడ్, చెవగొని వెంకటేష్ గౌడ్, చెరుకు అశోక్ గౌడ్, పెద్ద మల్లేష్ గౌడ్, చెరుకు శ్రీనివాస్ గౌడ్, టీ జంగయ్య గౌడ్, కొరిమి శేఖర్ ముదిరాజ్, టి చిన్న మల్లేష్, చెవగోని మహేష్ గౌడ్, టీ రవి గౌడ్, చెవగోని రమేష్ గౌడ్, ఉష్కాగుల వెంకటేష్,చెరుకు రాములు గౌడ్, సాయి గౌడ్, సాయిబాబా, టి లింగస్వామి గౌడ్, చెరుకు అచ్చయ్య గౌడ్,శ్రీశైలం గౌడ్, సంతుచారి, చెరుకు లింగస్వామి గౌడ్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శ్రీ చెన్న బసవేశ్వర మందిరం వినాయక

## మండప పూజారిని ఘనంగా సన్మానించిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్

సంస్కృతి పరమైన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకం కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్.



సదాశివపేట సాక్ష్యం న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో శ్రీ చెన్న బసవేశ్వర మందిరం విఘ్నేశ్వర మండపంలో ప్రతినిత్యం పూజలు నిర్వహిస్తున్న వినాయక మండప పూజారి గారికి శాలువాతో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఇట్టి తరుణంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడికి తొమ్మిది రోజుల నుండి ఘనంగా భక్తి భజనలతో ధూప దాప నైవేద్యాలతో అలంకరణతో క్రమశిక్షణతో సంస్కృతి బద్ధమైన కార్యక్రమాలు నిర్వహించిన శ్రీ చెన్న బసవేశ్వర మందిరం వినాయక మండప ఆలయ కమిటీ వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఆ గణనాథుని యొక్క ఆశీస్సులు అందరిపై ఉంటూ దిన దిన అభివృద్ధి పథంలో ఉండాలని కోరుకుంటూ ఆయురారోగ్యాలు ఆ గణనాథుడు ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు మరియు భక్తులు పాల్గొన్నారు.

తారానగర్ గణేషుడి లడ్డు

## లక్ష తొంబై వేలకి కైవసం చేసుకున్న మంగలి నరేష్



శేరిలింగంపల్లి, సాక్ష్యం శేరిలింగంపల్లి తారానగర్ తుల్జా భవాని అమ్మవారి గుడి వద్ద 11 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో నిర్వహించిన వినాయక మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. తుల్జా భవాని అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వినాయకుని పూజ అనంతరం లడ్డూ వేలం జరిగింది. ఈ వేలంలో లడ్డూ ఒక లక్ష తొంబై వేలకు మంగలి నరేష్ దక్కించుకున్నారు. తరువాత మహాగణపతి ఊరేగింపును భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భానికి తార నగర్ ప్రజలు భారీగా హాజరై గణనాథుడిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు పాండు అన్న ,అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉదయ్,వైస్ ప్రెసిడెంట్ హరి,ఆంజనేయులు సూరి ప్రసాద్, సత్యం, శ్రీకాంత్, ప్రకాష్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిది రోజులు విశేష పూజలు అందుకున్న

## గణేశుని లడ్డును వేలంపాటలో దక్కించుకున్న నరసింహ దొర

అల్వాల్ సర్కిల్ సెప్టెంబర్ 7 (సాక్ష్యం న్యూస్) అల్వాల్ డివిజన్ పరిధిలోని మంగ పురం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుడి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయకుడి మండపంలో విశేష పూజలు అందుకున్న లడ్డు వేలం పాట ఘనంగా నిర్వహించారు. లడ్డు వేలంలో పాట కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 9 రోజుల పాటు విశేష పూజలు అందుకున్న పెద్ద లడ్డు ను మన్నెం నరసింహ దొర 4.25.116 లక్షల రూపాయల కు దక్కించుకున్నారు. చిన్న లడ్డు ను 2,45,000 లక్షల రూపాయలకు గాడి రజినీ, సురేందర్ దక్కించుకున్నారు. గణపతి వస్త్రం ను శ్రీ రాయుడు 1లక్ష కు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రాకేష్ రావ్, జనరల్ సెక్రటరీ శేఖర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పెంటా రెడ్డి, ట్రెజరర్ రఘునందన్ రావు, జాయింట్ సెక్రటరీ సిద్ధం రెడ్డి, మంగాపురం కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాష్ట్రమాజీ మంత్రి హరీష్ రావును కలిసిన

## జిల్లా మాజీ కో-ఆప్షన్ సభ్యులు మన్సూర్ బాయ్



సాక్ష్యం న్యూస్ ,శివంపేట. తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో కలిసి మాజీమంత్రి హరీష్ రావును హైదరాబాదులోని కోకాపేటలోని ఆయన నివాసంలో మెదక్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ బాయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. వీరితోపాటు శివంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, నర్సాపూర్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకటరెడ్డి, మరియు శివంపేట మండలంలోని బి పార్టీ ముఖ్య నాయకులు మాజీ మంత్రి హరీష్ రావును కలిశారు.

వినాయక లడ్డూను

## దక్కించుకున్న దేవన బోయిన నరేందర్ ముదిరాజ్

సాక్ష్యం న్యూస్ ,శివంపేట. శివంపేట మండల కేంద్రంలోని కోదండరామస్వామి దేవాలయంలో శ్రీరామ్ నగర్ కాలనీ చిన్నారులు ఏర్పాటు చేసిన వినాయకుని 11 రోజులపాటు వెదమంత్రాలతో పూజారిచే ప్రతిరోజు ప్రత్యేక పూజలు జరిపించారు. అందులో భాగంగా వినాయకుని నిమజ్జనం సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయకుని లడ్డూను వేలం పాటలో దేవన బోయిన నరేందర్ ముదిరాజ్ దక్కించుకున్నారు. వీరిని శివంపేట గ్రామ మాజీ ఉ పసర్పంచ్ రాజిపేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్ శాలువతో ఘనంగా సన్మానించి పవిత్రమైన వినాయకుని లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు దేవన బోయిన శంకర్, దేవన బోయిన వెంకటేశం, రుస్తుంపేట సాయి, రాజిపేట శ్రీకాంత్, గొల్ల ఆంజనేయులు, రుస్తుంపేట రమేష్, రుస్తుంపేట భాస్కర్, మరియు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి కళ్యాణం





**మల్దకల్ సెప్టెంబర్ 07 సాక్ష్యంన్యూస్** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా ఆదివారం ఉదయం శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి కళ్యాణాన్ని కనుల పండుగగా నిర్వహించారు. ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు మధుసూదనాచారి, రవి,దిరేంద్ర దాస్, వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు,చంద్రశేఖర రావు,మధుసూదన్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,వాల్మీకి పూజారులు పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు చంద్రగ్రహణం సందర్భంగా దేవాలయాన్ని మూసివేసి,తిరిగి సోమవారం ఉదయం నాలుగు గంటలకు దేవాలయం సంప్రోక్షణ అనంతరం ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తారని ఆలయ ఈఓ సత్యచంద్రారెడ్డి తెలిపారు.

## జగదాంబ ఎంటర్ప్రైజెస్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**దేవరకద్ర సెప్టెంబర్ 7 సాక్ష్యంన్యూస్** మండల కేంద్రంలో ఆదివారము జగదాంబ ఎంటర్ప్రైజెస్ స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. దేవరకద్రలో మార్వాడి యువకులు ఏర్పాటుచేసిన జగదాంబ ఎంటర్ప్రైజ్ ప్రారంభోత్సవం చేయడము ఎంతో శుభ సూచమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి,కురుమూర్తి దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, కొండ గోవర్ధన్ రెడ్డి,కొండ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫరూక్ అలీ, చంద్రమౌళి, బాలస్వామి, పార్టీ కార్యకర్తలు మార్వాడి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజాపూర్‌లో రోడ్డు ప్రమాదం..

### నాలుగు కార్లు ఢీకొని పలువురికి గాయాలు



**రాజాపూర్, సెప్టెంబర్, 7 సాక్ష్యంన్యూస్** రాజాపూర్ మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో ఆదివారం మధ్యాహ్నం జాతీయ రహదారిపై నాలుగు కార్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో ఉన్న పలువురికి గాయాలయ్యాయి. రోడ్డుపై ముందు భాగంలో ఒక కారు నిలపడంతో వెను వెంటనే వస్తున్న నాలుగు కార్లు ఒకదానికి ఒకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పలువురికి స్వల్ప గాయాలు కాగా కాసేపు ట్రాపిక్ కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు ట్రాఫిక్ ని క్లియర్ చేశారు.

### అరుణ్ చిత్రపటానికి
## పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**దేవరకద్ర,సెప్టెంబర్ 7 సాక్ష్యంన్యూస్** మండల పరిధిలోని చిన్న రాజమూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మండల బీసీ సెల్ అధ్యక్షులు గోపాల్ పెద్ద కుమారుడు వన్నడ అరుణ్ కుమార్ లైన్మెన్ ఇటీవలే విధి నిర్వహణలో భాగంగా, పనిచేస్తూ విద్యుత్ షాక్ కు గురై హఠాన్మరణం చెందడంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదివారం చిన్నరాజుమూర్ గ్రామానికి వెళ్లి,దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని, అరుణ్ కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, అరుణ్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటానని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కురుమూర్తి దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి,కోన రాజశేఖర్, ప్రేమ్ కుమార్, భరత్ కుమార్, కొండ గోవర్ధన్ రెడ్డి, కొండా శ్రీనివాస్ రెడ్డి, ఫారుక్ అలీ, చంద్రమౌళి, గౌని రాము ,జాఫర్, ముచ్చింతల వెంకటేశ్వర్ రెడ్డి, కోయిల్ సాగర్ చందు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ క్యాంపుతో జర్నలిస్టు కుటుంబాలకు మేలు

- టియుడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఈ నెల 10న జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల మెగా హెల్త్ క్యాంపు
- యూనియన్లకు సంఘాలకు అతీతంగా జర్నలిస్టులు తరలిరండీ
- టియుడబ్ల్యూజే ఐజేయు కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు మాలే రాజేందర్ గౌడ్



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 7 సాక్ష్యంన్యూస్** కొల్లాపూర్ నియోజక వర్గంలోని జర్నలిస్టులు అందరూ మెగా హెల్త్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మాలే రాజేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘం (ఐజేయు) యూనియన్ కొల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు మాలే.రాజేందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బోల్లం.వెంకటస్వామి ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజం కోసం అనునిత్యం పాటు పడుతున్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరిరక్షణ కోసం యశోద ఆసుపత్రి వారి సంపూర్ణ సహకారంతో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( ఐజేయు ) ఆధ్వర్యంలో ఈనెల 10న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే ఉచిత మెగా హెల్త్ క్యాంపును జర్నలిస్టు కుటుంబాలందరూ యూనియన్లకు అతీతంగా సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షుడు మాలే.రాజేందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బోల్లం.వెంకటస్వామి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలకు ప్రజలకు వారదులుగా పనిచేస్తున్న జర్నలిస్టులు ఉరుకుల పరుగుల నిత్య జీవితంలో ఆరోగ్యాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తించి టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కమిటీ ఉచితంగా మెగా హెల్త్ క్యాంప్ ను నిర్వహించాలని తలపెట్టినట్లు తెలిపారు.హైదరాబాద్ యశోద ఆసుపత్రి మలక్ పేట బ్రాంచ్ వారిచే రక్త, మూత్ర పరీక్షలు,గుండె పరీక్షలు,ఈసిజీ,టుడిఈకో, ఎముకల్లోని కాల్షియం ( బిఎండి) వంటి వాటికి ఉచితంగా టెస్టులు జరిపి గైనకాలజిస్ట్ స్త్రీల వైద్య నిపుణులు,జనరల్ మెడిసిన్,గుండె సంబంధిత వైద్యులు,న్యూరాలజీ,ఎముకల వైద్య నిపుణులతో ఉచిత మందులు ఉచిత వైద్యం అందించనున్నట్లు తెలిపారు.జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో ఉదయం 9 గంటలకు జర్నలిస్టుల మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభం అవుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర కమిటీ ముఖ్యులు హాజరవుతారని అన్నారు.ఈ మెగా హెల్త్ క్యాంపును యూనియన్లకు అతీతంగా కొల్లాపూర్ నియోజకవర్గంలోని కొల్లాపూర్ కోడెర్,పెంట్ల వెల్లి, పెద్దకొత్తపల్లి, చిన్నంబావి,విపనగండ్ల, పానగల్ మండలలాలకు చెందిన జర్నలిస్టు కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ ప్రతినిధులు కోరారు.

# లోకల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

- స్థానిక ఎన్నికలు పెడితే సీఎం కుర్చీ పోతుంది అందుకే ఆలస్యం - అచ్చంపేట నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి
- తెలంగాణ రాష్ట్రానికి.. కెసిఆర్ పాలననే శ్రీరామరక్ష- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్
- లింగాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఆత్మీయసమ్మేళనానికి తరలి వచ్చిన గులాబీ శ్రేణులు







**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 7 సాక్ష్యంన్యూస్** రాబోయే స్థానిక ఎన్నికల్లో లింగాల మండల కేంద్రంలో అత్యధిక స్థానాల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని, ఇప్పుడే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే, రేవంత్ రెడ్డి సీఎం పదవి ఉడుతుందని.. అందుకే ఎన్నికల నిర్వహణలో జాప్యం జరుగుతుందని అచ్చంపేట సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, అచ్చంపేట సమన్వయకర్త నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథులు గా హాజరై, ప్రసంగించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలు లింగాల మండల కేంద్రంలో గులాబీ జెండా ఎగరడం ఖాయామన్నారు. కెసిఆర్ ఆదేశాల మేరకు తూచా తప్పకుండా అచ్చంపేట నియోజకవర్గంలో ఏ ఎన్నికలు జరిగిన గులాబీ జెండా ఎగిరే విధంగా కార్యకర్తలకు నాయకుల మధ్య గ్రూప్ తగాదాలు లేకుండా సమన్వయ పరచడమే తమ ఏకైక లక్ష్యం అన్నారు. పార్టీలో వ్యక్తులు వస్తుంటారు పోతుంటారని వ్యక్తులు ముఖ్యం కాదని పార్టీయే ముఖ్యమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఏ పార్టీకైనా పార్టీ కాపాడే శక్తి కార్యకర్తలకే ఉంటుందని.. కార్యకర్తలు అందరూ సమన్వయంతో ఉండి ప్రలోభాలకు గురికాకుండా పార్టీకి నిబద్ధతతో, పని చేసిన వారికి పార్టీలో తప్పకుండా గుర్తింపు ఉంటుందని కార్యకర్తలకు భరోసా కల్పించారు. తెలంగాణ రాష్ట్రంలోనే అచ్చంపేట బి ఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తెలంగాణ రాష్ట్రానికి ఒక బలమైన సాంకేతమిచ్చారని..! నాయకులు వస్తుంటారు పోతుంటారని? మేము కేసీఆర్ వెంటే ఉన్నామని అచ్చంపేట నాయకులు కార్యకర్తలు మంచి సందేశాన్ని ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రేవంత్ 420 హామీలతో రాష్ట్రంలో గద్దె ఎక్కారని ఆయన ఆరోపించారు. రాబోయే రోజుల్లో మూడోసారి ముచ్చటగా కెసిఆర్ సీఎంగా ప్రమాణస్వీకారం చేయడం తథ్యమని ఆయన జోష్యం పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దాదాపు 20 మాసాలు అవుతున్న.. అధికారంలో రావడానికి అమలు కానీ అసాధారణ హామీలు ఇచ్చి మోసం చేశారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నల్లమల్ల ముద్దుబిడ్డ పోకల మనోహర్, అన్ని మండలాల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలు మూసివేత

**దేవరకద్ర సెప్టెంబర్ 7 సాక్ష్యంన్యూస్** మండల కేంద్రంలో



ఆదివారము చంద్రగణం సందర్భంగా దేవాలయాలు అర్చకులు మూసివేశారు. ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయము విరపయ్య దేవాలయం ఈశ్వర ఆలయము కన్యకా పరమేశ్వరి ఆలయం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న ఆలయాలు కూడా చంద్రగ్రహణం పట్ల మూసేశారు. తిరిగి దేవాలయాలు సంపోక్షణ కార్యక్రమం సోమవారం ఉదయం తెరవడం జరుగుతుందని అర్చకులు తెలిపారు.

### అంగరంగ వైభవంగా
## గల్లీకా గణేష్ నిమజ్జనం





**కల్వకుర్తి,సెప్టెంబర్ 7 సాక్ష్యంన్యూస్** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో గల్లీకా గణేష్ అంగరంగ వైభవంగా నిమజ్జనం చేశారు. శనివారం గల్లికా గణేష్ మండపం దగ్గర మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అనంతరం గణపతి లడ్డువేలం నిర్వహించారు. మొదటి లడ్డు 36వేల ఐదువందల రూపాయలకు మాజీ ఎంపిటిసి రామచంద్రయ్య గౌడ్ దక్కించుకోగా రెండవ లడ్డు లాలుకోట మహేష్ గౌడ్ 27 వేలకు రూపాయలకు దక్కించుకున్నాడు మూడో లడ్డు కుమ్మరి చిన్న అంజయ్య 13 వేలకు దక్కించుకున్నాడు. అనంతరం నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో భజన కీర్తనలతో ఊరేగింపుగా గణనాధుని తరలిస్తున్న సమయంలో మహిళలు స్టెప్పులతో అదరగొట్టారు వినూత్న తరహాలో డాన్స్ చేయడంతో చప్పట్లు ఈళ్ళలతో యువకులు మహిళలని మరింత ఉత్సాహం పరిచారు దాదాపు రెండు గంటల పాటు గణనాథుని శోభాయాత్ర సాగించి ఎర్రకుంటలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సంతోష్ మల్లేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ మదన్ మోహన్ రావు, యువజన నాయకులు తాండ్ర తిరుపతి, నిజాముద్దీన్, గౌసుద్దీన్, పెద్దలు రామచంద్రయ్య గౌడ్, ఆంజనేయులు, యాదయ్య, బాలయ్య, లాలయ్య, వెంకటయ్య, గల్లిక గణేష్ యువజన సంఘం సభ్యులు కాలనీవాసులు మహిళలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### శ్రీకృష్ణ యాదవ సంఘం
## మండల అధ్యక్షుడిగా భగవంతు యాదవ్



**పెబ్బేరు సెప్టెంబర్7 సాక్ష్యంన్యూస్** పెబ్బేరు పట్టణంలో ని శ్రీకృష్ణయాదవ సంఘం పెబ్బేరు మండల అధ్యక్షుడిగా %+ఎ% భగవంతు యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణంలో జరిగిన సమావేశంలో సంఘం కార్యవర్గం ఏకగ్రావంగా ఎన్నికైంది. ఉపాధ్యక్షులుగా జుర్రు గోవిందు యాదవ్, గుడిసె మహేష్ యాదవ్, పెద్ద కథలయ్య యాదవ్, చింతల రామకృష్ణ యాదవ్, జుర్రు వెంకటేష్ యాదవ్, బత్తుల బుచ్చన్న యాదవ్, ప్రధాన కార్యదర్శిగా- %దీజ% వెంకటేష్ యాదవ్, కోశాధికారిగా- మేకల ఎల్ల స్వామి, సహాయ కార్యదర్శులుగా- తొండ సురేష్, మేకల వెంకటస్వామి యాదవ్, తొండగట్టు యాదవ్, కురువ మల్లయ్య యాదవ్, ప్రచార కార్యదర్శిగా- తొండ రమేష్ యాదవ్, కార్యదర్శులుగా బత్తుల రాజు యాదవ్, అరికి చౌదయ్య యాదవ్, చింతల సురేష్ యాదవ్, అర్కి జంపన్న యాదవ్, మేకల రఘువీర్ యాదవ్, తొండ బీరయ్య యాదవ్, చింతల రాజా రమేష్ యాదవ్, బత్తుల ఆనంద్ యాదవ్, %ఖ% కురుమన్న యాదవ్, ప్రధాన పూజారిగా- పూజారి చంద్రయ్యను ఎన్నుకున్నారు.

## ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలి

– ఎం బాల్ నరసింహ




**నాగర్ కర్నూల్ (టౌన్) 07 సెప్టెంబర్ సాక్ష్యంన్యూస్** ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని సి.పి.ఐరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎమ్.బాల్ నర్సింహా పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్ లో జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సమావేశాలు నిర్వహించారు.సమావేశాలకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల్ నరసింహ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రభుత్వంపై ప్రజా పోరాటం చేయడానికి సిపిఐ శ్రేణులు ప్రజా సంఘాలు సిద్ధం కావాలని అన్నారు.కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో జరిగిన అవకతవకలు సరి చేయకపోతే సిపిఐ పక్షాన నియోజకవర్గ లో త్వరలోనే అన్ని మండల కేంద్రాలలో సిపిఐ పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్తున్నదానికి భిన్నంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో జరుగు తుందని కమ్యూనిస్టులు ఎన్నికల అప్పుడు మాత్రమే అవసరం తర్వాత వారి అవసరం లేదనే విధంగా మంత్రి ప్రవర్తిస్తున్నతీరు సరైనది కాదన్నారు.సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందాలని లేకపోతే విడతలవారీగా ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటం చేయడానికి వెనకడుగు వేసేది లేదని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.ఎండి. ఫయాజ్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా పార్టీ బలంఉన్న ప్రతి చోట పోటీ చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహ,విజయుడు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కృష్ణాజి,వెంకటయ్య, శంకర్ గౌడ్,బిజ్జ శ్రీను,బండి లక్ష్మీపతి,శివశంకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రేయస్ అయ్యర్‌కు ప్రమోషన్!

## భారత్ ఏ జట్టుకు సారథిగా ఎంపిక

ఆసియా కప్ 2025 జట్టులో చోటు దక్కించుకోని టీమిండియా వెటరన్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌కు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) కీలక బాధ్యతలు అప్పగించింది. భారత్ ఏ జట్టుకు శ్రేయస్ అయ్యర్‌ను సారథిగా ఎంపిక చేసింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025తో పాటు ఐపీఎల్ 2024లో అసాధారణ ప్రదర్శన కనబర్చినా.. శ్రేయస్ అయ్యర్‌ను సెలెక్టర్లు పట్టించుకోలేదు. శుభ్‌మన్ గిల్ కోసం అతన్ని భారత జట్టులోకి తీసుకోలేదు.

దాంతో సెలెక్టర్లపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. దాంతో తమ తప్పిదాన్ని సరిదిద్దుకునే క్రమంలోనే శ్రేయస్ అయ్యర్‌కు భారత్–ఏ జట్టు సారథ్య బాధ్యతలు అప్పగించారనే వాదన వినిపిస్తోంది. అనధికారిక టెస్ట్‌లతో పాటు వన్డేలు ఆడేందుకు ఆస్ట్రేలియా–ఏ జట్టు భారత పర్యటనకు రానుంది. లక్నోలోని ఏక్‌నా స్టేడియంలో రెండు అనాధికార టెస్ట్‌లతో పాటు కాన్పూర్‌లో మూడు అనధికారిక వన్డేల్లో ఇరు జట్లూ తలపడతాయి.

ఆస్ట్రేలియా–ఏ జట్టుతో రెండు అనధికారిక టెస్ట్‌లు ఆడే భారత్–ఏ జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. ఈ జట్టు సారథ్య బాధ్యతలను శ్రేయస్ అయ్యర్‌కు అప్పగించింది. ధ్రువ్ జురెల్ అతనికి డిప్యూటీగా వ్యవహరించనున్నాడు. కేఎల్ రాహుల్‌తో పాటు మహమ్మద్ సిరాజ్ రెండో అనధికారిక టెస్ట్ ఆడుతారని పేర్కొంది. లక్నో వేదికగా సెప్టెంబర్ 16 నుంచి ఈ అనధికారిక టెస్ట్‌లు ప్రారంభం కానున్నాయి. 16 నుంచి 19 మధ్య తొలి అనధికారిక టెస్ట్, సెప్టెంబర్ 23 నుంచి 26 మధ్య రెండో అనధికారిక టెస్ట్ జరగనుంది. ఆసియాకప్ 2025 జట్టులో చోటు దక్కని శ్రేయస్ అయ్యర్.. దేశవాళీ క్రికెట్ ఆడుతున్నాడు. దులీప్ ట్రోఫీలో 2025లో వెస్ట్ జోన్‌కు ఆడుతున్న అయ్యర్.. తొలి ఇన్నింగ్స్‌లో 28 బంతుల్లో 25 పరుగులే చేసి వెనుదిరిగాడు. రుతురాజ్ గైక్వాడ్(184) భారీ శతకంతో రాణించగా.. యశస్వి జైస్వాల్(4) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. వెస్ట్ జోన్‌కు సారథిగా వ్యవహరిస్తున్న శార్దూల్ ఠాకూర్(64) హాఫ్ సెంచరీతో రాణించాడు. జగదీశన్, రజత్ పటీదార్ కూడా మెరుగైన ప్రదర్శన చేశాడు.

# చరిత్ర సృష్టించిన అజిత్ చౌహాన్

ప్రొ కబడ్డీ లీగ్(పీకేఎల్) సీజన్ 12లో యూ ముంబా రైడర్ అజిత్ చౌహన్ చరిత్ర సృష్టించాడు. పీకేఎల్ 12 సీజన్‌లో ఇప్పటి వరకు ఒకే రైడ్‌లో 6 పాయింట్స్ సాధించిన తొలి ఆటగాడిగా అజిత్ చౌహన్ రికార్డుకెక్కాడు. శుక్రవారం వైజాగ్ వేదికగా బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో అజిత్ చౌహన్ ఈ ఫీట్ సాధించాడు. 12 సీజన్ల పీకేఎల్ చరిత్రలో మాత్రం ఒకే రైడ్‌లో ప్రదీప్ నర్వాల్ 8 పాయింట్స్ సాధించాడు. పీకేఎల్ సీజన్ 5లో అతను హర్యానా స్టీలర్స్‌పై ఒకే రైడ్‌లో 8 పాయింట్స్ రాబట్టాడు. అజిత్ చౌహన్ సిక్స్ పాయింట్స్ రైడ్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ మ్యాచ్‌లో అజిత్ చౌహన్ 13 రైడింగ్ పాయింట్స్‌తో బెంగళూరు బుల్స్ ఓటమిని శాసించాడు. దాంతో యు ముంబా 48–28 తేడాతో బెంగళూరు బుల్స్‌ను చిత్తు చేసింది. ఈ సీజన్‌లో యు ముంబాకు ఇది మూడో విజయం. అజిత్ చౌహన్‌కు తోడుగా సతీష్ కన్నన్(6), రింకూ(5) రాణించారు. బెంగళూరు బుల్స్‌లో ఆషిష్ మాలిక్(6), అలీ రేజా(6) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఈ మ్యాచ్‌ను బెంగళూరు 2–0తో ప్రారంభించినా.. యు ముంబా విజృంభించింది. వరుస పాయింట్స్‌తో దూసుకెళ్లింది. ఫస్టాఫ్ ముగిసే సమయానికి 13–5తో ఆధిక్యంలో నిలిచింది. విరామం తర్వాత బెంగళూరును ఆలౌట్ చేసిన యు ముంబా.. అదే జోరును కొనసాగించి విజయాన్ని కైవసం చేసుకుంది. మరో మ్యాచ్‌లో హర్యానా స్టీలర్స్ 37–32 తేడాతో యూపీ యోధాస్‌ను ఓడించింది. నవీన్ కుమార్(6), రాహుల్(5), రాహుల్ అహ్రీ(6) హర్యానా విజయంలో కీలక పాత్ర పోషించారు. యూపీ యోధాస్‌లో గగన్ గౌడ(13) రాణించినా ఫలితం లేకపోయింది. ఈ మ్యాచ్ ఆరంభంలో దుమ్మురేపిన యూపీ యోధాస్ 17–12 తేడాతో ఆధిక్యంలో నిలిచింది. కానీ సెకండాఫ్‌లో పుంజుకున్న హర్యానా.. రైడింగ్, ట్యాక్లింగ్‌లో సత్తా చాటి ప్రత్యర్థిని మట్టికరిపించింది.



# డగౌట్ సలహాలు తీసుకోని ఏకైక ఐపీఎల్ కెప్టెన్ ధోనీ

## మహేంద్ర సింగ్ ధోనీపై రికీ పాంటింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు

టీమిండియా మాజీ కెప్టెన్, చెన్నై సూపర్ కింగ్స్ సారథి మహేంద్ర సింగ్ ధోనీపై ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం, పంజాబ్ కింగ్స్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. డగౌట్ నుంచి సలహాలు తీసుకోని ఏకైక ఐపీఎల్ సారథి ధోనీనే అని తెలిపాడు. ప్రస్తుతం క్రికెట్ కూడా ఫుట్‌బాల్ మాదిరిగా మారిందని, కోచ్‌లు బౌండరీ లైన్ వద్ద నిలబడి ఆటగాళ్లకు నిరంతరం సలహాలు ఇస్తున్నారని పాంటింగ్ పేర్కొన్నాడు. తాజాగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రికీ పాంటింగ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. 'క్రికెట్ కూడా ఇప్పుడు ఫుట్‌బాల్ ఆటలా మారింది. కోచ్‌లు బౌండరీ లైన్ వద్ద నిల్చొని ఆటగాళ్లకు నిరంతరం సలహాలు ఇస్తున్నారు. ప్రస్తుత కాలంలో ఇలా డగౌట్ నుంచి సలహాలు తీసుకోని కెప్టెన్లు చాలా అరుదు. బహుషా.. ఐపీఎల్‌లో ఇలా



డగౌట్ నుంచి సలహాలు తీసుకొని ఏకైక కెప్టెన్ ధోనీనే. ధోనీ తన నిర్ణయాలపై పూర్తి నమ్మకంతో ఉంటాడు. మ్యాచ్ సమయంలో డగౌట్ నుంచి వచ్చే సలహాలపై ఏ మాత్రం ఆధారపడడు. కోచ్‌లు, సపోర్ట్ స్టాఫ్ మైదానంలో సారథులకు సలహాలు ఇవ్వడం ఇప్పుడు సాధారణంగా మారిపోయింది. కానీ ధోనీ మాత్రం ఎవరీ సలహాలు తీసుకోడు. ఇదే అతన్ని ప్రత్యేకమైన సారథిగా నిలబెట్టింది. ఐపీఎల్‌లో అత్యంత నిలకడగా రాణించే జట్లలో చెన్నై సూపర్ కింగ్స్ ఒకటి. ఇందుకు ధోనీ నాయకత్వమే కారణం.'అని రికీ పాంటింగ్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2025 సీజన్ తొలి మ్యాచ్‌లో తమ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు చాలా సలహాలు ఇచ్చామని కూడా రికీ పాంటింగ్ గుర్తు చేసుకున్నాడు. 'మా తొలి ఐపీఎల్ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్‌కు చాలా సలహాలు ఇచ్చాం. గేమ్‌లో చేయాల్సిన విషయాలపై అయ్యర్ తరుచూ ప్రశ్నలు అడిగాడు. టైమ్ ఔట్ సమయంలో కెప్టెన్లు, సీనియర్ ఆటగాళ్లతో మాట్లాడేందుకు కోచ్‌లకు అవకాశం ఉంటుంది.'అని పాంటింగ్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్ గాయంతో సీజన్ మధ్యలోనే తప్పుకోవడంతో ధోనీనే మళ్లీ జట్టును నడిపించాడు. కానీ సీఎస్‌కే ఆశించిన ఫలితాలను అందుకోలేకపోయింది. 14 మ్యాచ్‌ల్లో 4 మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. ధోనీ 13 ఇన్నింగ్స్‌ల్లో 135.17 స్ట్రైక్ రేట్‌తో 196 పరుగులే చేశాడు.

# ఆసియా కప్ విజేతగా భారత్

## దక్షిణ కొరియాను 4–1 తేడాతో ఓడించిన భారత్

## ఆసియా హాకీ కప్ 2025 సొంతం

## వచ్చే ఏడాది ప్రపంచ కప్ పోరుకు కూడా అర్హత

ఆసియా కప్ 2025 విజేతగా భారత్ నిలిచింది. ఆసియా కప్ ఫైనల్‌లో దక్షిణ కొరియాను 4–1 తేడాతో ఓడించి భారత టైటిల్ కైవసం చేసుకుంది. బీహార్‌లోని రాజ్‌గిర్ వేదికగా సౌత్ కొరియాతో జరిగి పోరులో భారత్ విజయం సాధించింది. ఈ గెలుపుతో భారత హాకీ జట్టు వచ్చే ఏడాది జరగనున్న ప్రపంచ కప్ పోరుకు కూడా అర్హత సాధించింది. భారత జట్టు నాలుగో సారి ఆసియా కప్ టైటిల్‌ను తన ఖాతాలో వేసుకోవడం విశేషం. ఈ టోర్నమెంట్‌లో ఇరు జట్లు అజేయంగా ఫైనల్‌కు చేరుకోగా.. ఫైనల్ మ్యాచ్‌లో యువ, అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో కూడిన భారత జట్టు ముందు 5 సార్లు ఆసియా ఛాంపియన్ అయిన దక్షిణ కొరియా ఓటమిపాలైంది. టీమిండియా ఇంతకు ముందు 2003, 2007, 2017లో విజేతగా నిలిచింది. భారత్ 8 ఏళ్ల విరామం తర్వాత మళ్లీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. హర్మన్‌ప్రీత్ సింగ్ మొదటి నిమిషంలోనే సుఖ్‌జీత్‌కు ఒక పాస్ ఇచ్చాడు. దక్షిణ కొరియా జట్టు తమ డిఫెన్స్‌ను సర్దుకునేలోపే భారత్ గోల్ సాధించింది. ఆ తర్వాత 7వ నిమిషంలో మన్‌దీప్ సింగ్ ముందు దక్షిణ కొరియా ఆటగాడు ప్రమాదకరంగా హాకీ స్టిక్‌ని తిప్పడంతో భారత్‌కు పెనాల్టీ స్ట్రోక్ లభించింది. అయితే జుగ్‌రాజ్ సింగ్ గోల్ చేయడంలో విఫలమయ్యాడు. భారత్ ఆధిక్యం 1–0 గానే ఉంది. ఈ ఫైనల్ మ్యాచ్ లో భారత ఆధిపత్యం కొనసాగింది. 28, 45వ నిమిషాల్లో దిల్‌ప్రీత్ సింగ్ రెండు గోల్స్ సాధించాడు. చివరకు 50 నిమిషంలో అమిత్ రోహిదాస్ చివరి గోల్ కొట్టి భారత్ కు గెలుపుతీరాలకు చేర్చాడు. ఈ మ్యాచ్ లో దక్షిణ కొరియా జట్టు డిఫెన్స్‌కు పరిమితమైంది.




సౌత్ కొరియాకు మొదటి గోల్ 51వ నిమిషంలో లభించిన కార్నర్ ద్వారా వచ్చింది. సన్ దయాన్ బంతిని రిఫ్లెక్ట్ చేసి టీమిండియా డిఫెన్స్‌ను ఛేదించాడు. ఆ తర్వాత ఇరు జట్లు గోల్స్ చేయలేకపోయాయి. మ్యాచ్ 4–1తో భారత్‌కు అనుకూలంగా ముగిసింది. మొదటి 4 ఆసియా కప్‌ల ఫైనల్స్‌కు చేరిన భారత జట్టు తొలిసారి టైటిల్‌ను 2003లో గెలుచుకుంది.

అంతకుముందు మొదటి 3 ఆసియా కప్‌ల ఫైనల్స్‌లో టీమిండియా పాకిస్తాన్ చేతిలో ఓటమి పాలైంది. అలాగే 1994లో దక్షిణ కొరియా చేతిలో ఓడిపోయింది.

కొరియా 1999లో కూడా టైటిల్ గెలిచి పాకిస్తాన్‌ను ఓడించింది. 2003, 2007లో భారత్ వరుసగా 2 టైటిల్స్ గెలుచుకుంది. 2009, 2013లో కొరియా కూడా ఛాంపియన్‌గా నిలిచింది. 2017లో టీమిండియా గెలుచుకుంది. 2022లో సౌత్ కొరియా టైటిల్ సాధించింది. 2025లో టీమ్ ఇండియా నాలుగోసారి ఈ ట్రోఫీని సొంతం చేసుకుంది.

# కోహ్లీకి అసలైన క్రష్ ఐశ్వర్య!

అభిమానులు తమ అభిమాన ఆటగాళ్ల ఆటతీరుతో పాటు వ్యక్తిగత జీవితాల గురించి తెలుసుకోవడానికి ఎంతో ఆసక్తి చూపిస్తుంటారు. అయితే మీ అభిమాన క్రికెటర్లకు ఏ బాలీవుడ్ నటులు, నటీమణులు ఇష్టమో మీకు తెలుసా? ఈ సమాచారం గురించి చాలా మందికి తెలియకపోవచ్చు. భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, బాలీవుడ్ నటి అనుష్క శర్మను ప్రేమించి వివాహం చేసుకున్నారు. అయితే ఆయన అభిమాన నటి మాత్రం అనుష్క శర్మ కాదంట. మొదటి నుంచి విరాట్ కోహ్లీకి ఐశ్వర్య రాయ్ అంటే చాలా ఇష్టమట.

బాలీవుడ్‌లో ఐశ్వర్య అంటే ఇష్టపడే కింగ్ కోహ్లీ.. హాలీవుడ్ లో ఏంజెలినా జోలీకి అభిమాని అని తెలిసింది. భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనికి నటుడు అమితాబ్ బచ్చన్ అంటే చాలా ఇష్టమట.

ఆయనతో పాటు ఇటీవల తనకు తలైవా రజినీకాంత్ అంటే చాలా ఇష్టమని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఇదిలా ఉండగా.. గతంలో ధోనీ, దీపికా పదుకొణె మధ్య సంబంధాలు ఉన్నాయని పుకార్లు వచ్చినప్పటికీ.. ఆయన తన అభిమాన నటి గురించి ఎప్పుడూ చెప్పకపోవడం గమనార్హం. మరోవైపు భారత మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ కు నటి కాజోల్ అంటే చాలా అభిమానమట. యువీకి పలువురు నటీమణులతో సంబంధాలు ఉన్నాయని వార్తలు వచ్చినప్పటికీ.. ఆయన ఫేవరేట్ నటి మాత్రం కాజోలేనట. టీమిండియా దిగ్గజం రోహిత్ శర్మ నటి కరీనా కపూర్‌కు వీరాభిమాని ఆమె చాలా అందంగా ఉంటుందని, ఆమె నటించిన అన్ని సినిమాలను తాను చూశానని రోహిత్ గతంలో ఒక సందర్భంలో చెప్పారు. యువ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు నటి ఆలియా భట్ అంటే చాలా ఇష్టమట. ఆయన ఆమెకు పెద్ద



అభిమాని అని సమాచారం. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ బాలీవుడ్ నటి మాధురీ దీక్షిత్ కు అభిమాని. అలాగే, ఆయన నటుడు అమితాబ్ బచ్చన్‌ను కూడా ఎంతగానో ఇష్టపడతారు.




## దసరాకు విజయవాడ ఉత్సవ్

ప్రతీ యేటా దసరా సీజన్‌లో సినిమాల జాతర ఉంటుందని తెలిసిందే. మూవీ లవర్స్‌తోపాటు- అభిమానులకు పసందైన వినోదాన్ని అందించేందుకు స్టార్ యాక్టర్లు థియేటర్లలో సందడి చేస్తుంటారు. అయితే ఈ సారి మాత్రం దసరా వస్తారనుకున్న హీరోలు మాత్రం థియేటర్లలోకి రావడం లేదు. కానీ అభిమానులను ఏ మాత్రం నిరాశపర్చకుండా విజయ దశమిని ప్రత్యేకంగా జరుపుకునేలా ప్లాన్ చేశారు. దసరా ఫెస్టివల్‌కు ఏకంగా ముగ్గురు స్టార్ హీరోలు ఈవెంట్స్‌తో సందడి చేయనున్నారు. కనగదుర్గ అమ్మవారు కొలువుదీరిన విజయవాడలో వీరు కలవబోతున్నారు.. చిరంజీవి, పవన్ కల్యాణ్, బాలకృష్ణలు దసరా ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే విజయవాడ ఉత్సవ్‌లో సందడి చేయనున్నారు. తాజా కథనాల ప్రకారం చిరంజీవి నటిస్తున్న మన శంకర వరప్రసాద్ గారు, బాలకృష్ణ నటిస్తోన్న అఖండ 2 ఆడియో ఆల్బమ్ లాంచ్ ఈవెంట్స్‌తోపాటు- పవన్ కల్యాణ్ నటిస్తోన్న ఓజీ ప్రీ రిలీజ్ ఈవెంట్స్ విజయవాడ ఉత్సవ్‌లో హైలెట్‌గా నిలువనున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ ఈవెంట్స్‌లో తెలుసు కదా టీం మెంబర్స్ అయిన సిద్దు జొన్నలగడ్డ, రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి సందడి చేయనున్నట్టు- ఇన్‌సైడ్ టాక్. విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా గొల్లపూడి, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల మ్యూజిక్ కాలేజీల్లో ఈవెంట్స్ ప్లాన్ చేయగా.. మ్యూజికల్ నైట్స్‌లో టాలీవుడ్ టాప్ మ్యూజిక్ కంపోజర్లు, సింగర్లు శంకర్ మహదేవన్, ఆర్‌పీ పట్నాయక్, సునీత, గీతామాధురి, రాహుల్ సిప్లిగంజ్ సందడి చేయనున్నారని సమాచారం. అంతేకాదు కృష్ణా నది తీరాన ది మిస్ విజయవాడ బ్యూటీ- పీజియాంట్, మారథాన్ రేస్, బోటు- రేసు ఫెస్టివల్‌కే హైలెట్‌గా నిలువనున్నాయి. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 జరిగే ఈ ఈవెంట్స్‌కు విజయవాడ వేదిక కానుంది.

# పుష్ప-3 ఖచ్చితంగా ఉంటుంది

అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'పుష్ప. అవార్డులు, రివార్డులను సొంతం చేసుకున్న ఈ మూవీ దుబాయ్ వేదికగా జరిగిన 'సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' సైమా లోనూ సత్తా చాటింది. అత్యధిక నామినేషన్లు దక్కించుకున్న 'పుష్ప 2'.. ఏకంగా ఐదు విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. ఉత్తమ నటుడు (అల్లు అర్జున్), ఉత్తమ నటి (రష్మిక), ఉత్తమ దర్శకుడు (సుకుమార్), ఉత్తమ సంగీత దర్శకుడు (దేవి శ్రీప్రసాద్), ఉత్తమ గాయకుడు (శంకర్ బాబు) విభాగాల్లో 'పుష్ప 2'కు అవార్డులు దక్కాయి. మరోవైపు 'పుష్ప3: ది ర్యాంపేజ్' పేరుతో మూడో భాగం రానున్నట్లు- గతంలో పోస్టర్ విడుదలైన విషయం తెలిసిందే. అయితే, ఆ తర్వాత ఎలాంటి అప్‌డేట్ లేదు. అసలు 'పుష్ప 3' ఉంటుందా.. ఉండదా అన్న అనుమానాలకు సైమా వేదికగా సుకుమార్ క్లారిటీ- ఇచ్చారు. వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. 'పుష్ప 3' కచ్చితంగా ఉంటుందిగా..' అన్నారు. దీంతో అల్లు అర్జున్ అభిమానులు సంబర పడుతున్నారు. తాజాగా ఉస్తాద్ భగత్ సింగ్‌కు ఒక పాట షూట్



చేశారు. అది విని పవన్ కల్యాణ్ ప్రశంసించారు. నాకు షేక్‌హ్యాండ్ ఇచ్చి 'అదరగొట్టావ్.. నీ పాటతో చాలా రోజుల తర్వాత నాలో డ్యాన్స్ చేయాలనే కోరిక కలిగించావ్' అని అన్నారు. ఆ మాటకు గాల్లో తేలిపోయానని దేవి శ్రీ ప్రసాద్ అన్నారు. మహేశ్ – రాజమౌళి ప్రాజెక్ట్ (ఎస్ఎస్ఎంబి29) కోసం ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. త్వరగా విడుదలవ్వాలని నేనూ ఎదురుచూస్తున్నా. కానీ మన చేతుల్లో ఏమీ లేదు. అంతా రాజమౌళి చేతుల్లోనే ఉందని సుధీర్ బాబు అన్నారు. నేను ప్రభాస్‌తో చేయనున్న ప్రాజెక్ట్ కోసం అందరూ వేచి ఉండండి. ఆయన డేట్స్ ఇవ్వగానే మొదలు పెట్టేస్తాం. మోక్షజ్ఞతో చేయనున్న సినిమా గురించి నిర్మాతలు ప్రకటించే వరకూ నేను రివీల్ చేయను అని ప్రశాంత్ వర్మ అన్నారు. పెద్ది సినిమా 50 శాతం పూర్తయింది.
రామ్ చరణ్ అద్భుతంగా చేశారు ఇప్పటి వరకూ చూడని చరణ్‌ను ఈ సినిమాలో చూస్తారని రత్నవేలు తెలిపారు. నన్ను అభిమానించే ఆడియన్సే నాకు స్ఫూర్తి. నేను ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో అడుగులు వేస్తున్నాను. మీ అందరి సపోర్ట్ ఎప్పటికీ ఇలానే ఉండాలని కోరుకుంటున్నా. మరింత కష్టపడి పని చేస్తానని మీకు ప్రామిస్ చేస్తున్నానంటూ భాగ్య శ్రీ బోర్సే అన్నాఉ. గతేడాది విడుదలైన సినిమాల్లో నాకు 'హనుమాన్', 'కల్కి 2898 ఏడీ', 'లక్కీ భాస్కర్' నచ్చాయని నిహారిక తెలిపింది.




## మరో ప్రాజెక్ట్‌కు అల్లరి నరేశ్ శ్రీకారం

ఒకవైపు ఆల్కాహాల్ సినిమాను విడుదలకు సిద్ధం చేస్తునే మరో కొత్త సినిమాను ప్రారంభించాడు అల్లరి నటుడు నరేష్. తన కెరీర్‌లో 65వ సినిమాగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్ నేడు పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. ఈ చిత్రం పౌరాణిక హాస్యభరిత కథాంశంతో రూపొందుతున్నట్లు- చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమా ప్రారంభోత్సవానికి పలువురు సినీ ప్రముఖులు హాజరుకాగా.. యువ నటు-డు అక్కినేని నాగ చైతన్య క్లాప్ కొట్టాడు. దర్శకుడు బాబీ కెమెరా స్విచ్ ఆన్ చేయగా.. తొలి షాట్‌కి దర్శకుడు వి.ఐ. ఆనంద్ దర్శకత్వం వహించారు. దర్శకులు వశిష్ట, విజయ్ కుమార్, మరియు రామ్ అబ్బరాజు స్క్రిప్ట్‌ను చిత్ర బృందానికి అందజేశారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ చిత్రానికి చంద్రమోహన్ సి దర్శకుడు కాగా, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దంమరియు అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై లెమన్ ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడిగా చైతన్ భరద్వాజ్, ఎడిటర్‌గా ఛోటా కె. ప్రసాద్ వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంలో అల్లరి నరేష్ సరికొత్త పాత్రలో కనిపించనున్నట్లు- సమాచారం.

## హోంబలె ఫిల్మ్స్ సమర్పణలో, రవి బస్రూర్ రూపొందించిన వీర చంద్రహాస సెప్టెంబర్ 19న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ రిలీజ్

### ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర రికార్డులు సృష్టించిన మహావతార్ నరసింహ తర్వాత హోంబలే ఫిల్మ్స్ సమర్పణలో ఈనెల 19న విడుదల కాబోతున్న వీర చంద్రహాస

కంచి కామాక్షి కోల్‌కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్‌పై ఎమ్‌వీ రాధాకృష్ణ తెలుగులో విడుదల చేస్తున్న కన్నడ చిత్రం 'వీర చంద్రహాస'. మంచి టేస్ట్ ఉన్న ప్రొడ్యూసర్‌గా రాధాకృష్ణకు గుర్తింపు ఉంది. గతంలో శివరాజ్ కుమార్ నటించిన 'వేద', ప్రజ్వల్ దేవరాజ్ నటించిన 'రాక్షస' చిత్రాలను తెలుగులో రిలీజ్ చేసిన ఆయన.. తాజాగా 'వీర చంద్రహాస' తెలుగు రైట్స్‌ను దక్కించుకున్నారు. సెప్టెంబర్ 19న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు ప్రకటించారు.

ఇటీవల ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర రికార్డులు సృష్టించి మూడు వందల కోట్లు కలెక్షన్స్ రాబట్టిన మహావతార్ నరసింహ తర్వాత హోంబలే ఫిల్మ్స్ సమర్పణలో విడుదల చేస్తున్న వీర చంద్రహాస చిత్రంపై అంచనాలు నెలకొన్నాయి. ఆ చిత్రం తరహాలోనే ఇది కూడా ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని నిర్మాతలు అన్నారు.

కేజీయఫ్, సలార్ లాంటి యాక్షన్ చిత్రాలకు సంగీతం అందించి మ్యూజిక్ డైరెక్టర్‌గా ఒక సంచలనం సృష్టించిన రవి బస్రూర్.. 'వీర చంద్రహాస' చిత్రానికి దర్శకత్వం వహించారు. కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్ర పోషించిన ఈ చిత్రంలో శిథిల్ శెట్టి, నాగశ్రీ జిఎస్, ప్రసన్న శెట్టిగార్ మందార్తి,



ఉదయ్ కడబాల్, రవీంద్ర దేవాడిగ, నాగరాజ్ సర్వెగర్, గుణశ్రీ ఎం నాయక్, శ్రీధర్ కాసర్కోడు, శ్వేత అరెహోల్, ప్రజ్వల్ కిన్నాల్ ప్రధాన పాత్రలు పోషించారు. కన్నడ అగ్ర నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ సమర్పణలో ఓంకార్ మూవీస్ బ్యానర్‌పై
ఎన్ ఎస్ రాజ్‌కుమార్ నిర్మించారు. కన్నడలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. దీంతో ఈ మూవీ తెలుగు రిలీజ్ కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇటీవల హీరో విశ్వక్ సేన్ విడుదల చేసిన ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది.

వీర చంద్రహాస అనేది 'మహాభారతం'లోని అశ్వమేధిక పర్వంలోని కథ. ఇది ఒక అనాథ కుర్రాడి గొప్ప కథను చెబుతుంది. పరాక్రమవంతుడు, సద్గుణవంతుడు వీర చంద్రహాసుడు అవుతాడు. సినిమా చరిత్రలో మొట్టమొదటిసారిగా యక్షగానం వెండితెరపై పూర్తి వైభవంతో రావడం ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీయెన్స్ ఇచ్చేలా ఈ చిత్రం ఉంటుంది.

ఈ సందర్భంగా నిర్మాత ఎమ్‌వీ రాధాకృష్ణ మాట్లాడుతూ 'కన్నడలో విడుదలైన ' వీర చంద్రహాస ' చిత్రం హిట్ టాక్‌తో పాటు మంచి వసూళ్లను రాబడుతోంది. ఈ మూవీ తెలుగు రైట్స్ దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉంది. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు ఎప్పుడూ ఆదరిస్తారు. ఈ చిత్రానికి కూడా తెలుగు ఆడియెన్స్ బ్రహ్మరథం పడతారని ఆశిస్తున్నా. సినిమా సక్సెస్ గ్యారెంటీ అని నమ్ముతున్నా . తనదైన సంగీతంతో అందర్నీ మెప్పించిన రవి బస్రూర్ దర్శకుడిగానూ సత్తా చాటడం సంతోషంగా ఉంది. ఇటీవల విడుదలైన మహావతార్ నరసింహ చిత్రం తరహాలోనే ఈ చిత్రం కూడా ఉండటంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని బలంగా నమ్ముతున్నాం' అని అన్నారు.

సంగీత దర్శకుడు, దర్శకుడు రవి బస్రూర్ మాట్లాడుతూ.. ''డైరెక్టర్‌గా నేను రూపొందించిన ఈ సినిమాను కన్నడ ప్రేక్షకులు బాగా ఆదరించారు. తెలుగు ఆడియెన్స్‌కు కూడా కచ్చితంగా నచ్చుతుందని భావిస్తున్నా. శివ రాజ్‌కుమార్ గారితో పాటు ఇందులో నటించిన నటీనటులంతా చాలా బాగా సపోర్ట్ చేశారు. నిర్మాతలు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఎమ్‌వీ రాధాకృష్ణ గారు మా చిత్రాన్ని తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు' అని అన్నారు.

# హైప్‌ను క్రియేట్ చేస్తున్న స్పిరిట్

## బీజీఎం పనులు దాదాపు 70 శాతం పూర్తి

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రాబోతున్న భారీ చిత్రం 'స్పిరిట్'. ఈ




మూవీ ఇంకా సెట్స్‌పైకి వెళ్లకముందే భారీ స్థాయిలో హైప్‌ను క్రియేట్ చేస్తోంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై సందీప్ రెడ్డి స్వయంగా ఒక షాకింగ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఓ టీవీ కార్యక్రమంలో పాల్గొన్న సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. స్పిరిట్ మూవీ షూటింగ్ త్వరలో మొదలవుతుందన్నారు. ఇప్పటికే బీజీఎం పనులు దాదాపు 70 శాతం పూర్తయ్యాయి. యానిమల్ –టైంలో మాదిరిగానే ముందుగా మ్యూజిక్ వర్క్ పూర్తిచేస్తే, సీన్ అవుట్‌పుట్ ఎలా వస్తుందో ముందే అర్థమవుతుంది. ఇది –టైమ్, ప్రొడక్షన్ బడ్జెట్ రెండింటినీ ఆదా చేస్తుంది అని అన్నారు. ఇక ప్రభాస్ గురించి మాట్లాడుతూ.. ప్రభాస్ చాలా నిజాయితీగలవాడు, కోపం లేకుండా పని చేసే వ్యక్తి. స్టార్ అన్న అహంకారం ఆయనలో ఏమాత్రం లేదు. నేను ఊహించిన దానికన్నా ఎక్కువగా ఆయన ఈ సినిమాకు సహకరిస్తున్నారు. త్వరలోనే సెట్స్‌పైకి వస్తాం అని అన్నారు. 'బాహుబలి 2' ఇంటర్వెల్ సీన్ చూసిన తర్వాత తనకు 'అర్జున్ రెడ్డి' విషయంలో భయం వేసిందని దర్శకుడు సందీప్ వంగా అన్నారు. రామ్ గోపాల్ వర్మ గురించి సందీప్ మాట్లాడుతూ.. ఆయన ఎన్నో విషయాల్లో నాకు గురువు. ఆయన చిత్రాలు చూసి తెలియని విషయాలు నేర్చుకున్నా. 'సత్య' సినిమా 50, 60 సార్లు చూశాను. అది చూసే ఎడిటింగ్ నేర్చుకున్నా అని చెప్పారు. నేను ఇప్పటి వరకూ చూసిన సినిమాల్లో 'బాహుబలి 2' ఇంటర్వెల్ హైలైట్. దానికి మించిన ఇంటర్వెల్ సీన్ ఇప్పటి వరకూ లేదు. అది చూసి నా స్టూడియోకు వచ్చి 'అర్జున్ రెడ్డి' ఇంటర్వెల్ సీన్ చూశాను. ప్రేక్షకులకు నచ్చుతుందా లేదా అని ఒక్క నిమిషం భయం వేసింది. ఇంటర్వెల్ కూడా గొప్పగా ఉండాలని రాజమౌళి నిరూపించారు. 'అర్జున్‌రెడ్డి' –ట్రైలర్ విడుదలయ్యాక ప్రేక్షకుల స్పందన చూసి నాకు ధైర్యం వచ్చిందని చెప్పారు. ఇక 'స్పిరిట్' సినిమాలో ప్రభాస్ రెండు విభిన్న పాత్రల్లో కనిపించ నున్నారని సమాచారం. ఇందులో ఒక పాత్ర పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ కాగా, రెండోది ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌లో మాఫియా డాన్. ఈ మాస్ మిక్స్ క్యారెక్టర్స్‌తో సినిమా హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందనుంది. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి హిట్స్ ఇచ్చిన సందీప్ నుంచి ఇది మరో బిగ్ బ్లాక్ బస్టర్ అవుతుందని అభిమానులు ఆశిస్తున్నారు.
ప్రస్తుతం ప్రభాస్ ఇతర సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. మారుతి దర్శకత్వంలో చేస్తున్న ది రాజా సాబ్ చిత్రం 2026 సంక్రాంతికి రిలీజ్ కానుంది. మరోవైపు ఫౌజీ (హను రాఘవపూడి డైరెక్షన్‌లో) చిత్ర షూటింగ్ శరవేగంగా సాగుతోంది. 'స్పిరిట్' కోసం సందీప్ రెడ్డి పెట్టిన కండిషన్ ప్రకారం, ప్రాజెక్ట్ ప్రారంభమైన తర్వాత ప్రభాస్ వేరే సినిమా చేయకూడదు. ప్రభాస్ దీనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు– సమాచారం. అందుకే షూటింగ్ షెడ్యూల్స్ అందుకు అనుగుణంగా ప్లాన్ చేస్తున్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన బిగ్ బాస్ సీజన్-9

తెలుగు టెలివిజన్ ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న రియాలిటీ షో బిగ్ బాస్ కొత్త సీజన్ అట్టహాసంగా ప్రారంభమైంది. 'ఈసారి చదరంగం కాదు, రణరంగమే' అనే సరికొత్త నినాదంతో కింగ్ నాగార్జున హోస్ట్‌గా సీజన్ 9కి స్వాగతం పలికారు. సెలబ్రిటీలు, సామాన్యుల మధ్య జరగనున్న ఈ పోరు మొదటి ఎపిసోడ్‌తోనే ప్రేక్షకుల్లో ఉత్కంఠను రేకెత్తించింది. స్టార్ మా, జియో హాట్‌స్టార్‌లో ఆదివారం రాత్రి 7 గంటలకు గ్రాండ్ లాంఛ్ ఎపిసోడ్ ప్రసారం ప్రారంభమైంది.

గత సీజన్లకు భిన్నంగా ఈసారి సరికొత్త మార్పులతో షోను తీర్చిదిద్దినట్లు నిర్వాహకులు తెలిపారు. "ఇప్పటి వరకు యుద్ధభూమిలో శంఖం పూరించే కృష్ణుడిని చూశారు, కానీ ఈ సీజన్‌లో నేరుగా రంగంలోకి దిగే



అర్జునుడిని చూస్తారు" అంటూ బిగ్ బాస్ వాయిస్‌తోనే షో తీరు ఎంత కఠినంగా ఉండనుందో స్పష్టం చేశారు. డబుల్ హౌస్ కాన్సెప్ట్‌తో పాటు ఊహించని మలుపులతో ఈ సీజన్ మరింత రసవత్తరంగా సాగనుందనే సంకేతాలు ఇచ్చారు.

## టాలీవుడ్ మాస్ యాక్షన్ చిత్రాల దర్శకుడు వివి వినాయక్ చేతుల మీదుగా 'విద్రోహి' 1st సాంగ్ విడుదల

రవి ప్రకాష్, శివకుమార్, చరిష్మా శ్రీఖర్, సాయికి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'విద్రోహి'. వి ఎస్ వి దర్శకత్వంలో సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రాన్ని విజ్జన వెంకట



సుబ్రహ్మణ్యం నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్ర ఫస్ట్ లుక్‌ని హీరో శ్రీకాంత్ గారు విడుదల చేసి, చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్ర ప్రమోషన్స్‌పై మేకర్స్ దృష్టి పెట్టారు. అందులో భాగంగా ఈ చిత్ర సాంగ్‌ని మాస్, యాక్షన్ చిత్రాల దర్శకుడు వి వి వినాయక్ గారి చేతుల మీదుగా విడుదల చేసి, మ్యూజిక్ ప్రమోషన్స్‌ని స్టార్ట్ చేశారు.

సాంగ్ విడుదల అనంతరం వి వి వినాయక్ మాట్లాడుతూ.. ''విద్రోహి ఫస్ట్ లుక్ చూశాను. అలాగే ఈ కథ గురించి కూడా విన్నాను. చాలా మంచి కథ. ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందని అనుకుంటున్నాను. నేను విడుదల చేసిన సాంగ్ కూడా చాలా బాగుంది. దర్శక నిర్మాతలకు ఆల్ ది బెస్ట్. ఇందులో పోలీస్ ఆఫీసర్‌గా చేసిన రవి ప్రకాష్ నాకు ఎప్పటి నుంచో తెలుసు. మంచి ఆర్టిస్ట్. ఈ సినిమా, టీమ్ అందరికీ మంచి సక్సెస్‌ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను'' అని అన్నారు.

IBM MEGA MUSIC అధినేత పప్పుల కనక దుర్గారావు మాట్లాడుతూ – మా 'విద్రోహి' మూవీ సాంగ్‌ను విడుదల చేసిన దర్శకులు వి వి వినాయక్‌గారికి మా టీమ్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఇంతకు ముందు హీరో శ్రీకాంత్ గారు మాకు సపోర్ట్ చేశారు. ఇండస్ట్రీ తరపున ఇలాంటి సపోర్ట్ మాకు లభించడం చాలా ఆనందంగా ఉంది. త్వరలోనే ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నామని తెలిపారు.

దర్శకుడు వి ఎస్ వి మాట్లాడుతూ.. ''హీరో శ్రీకాంత్‌గారు విడుదల చేసిన ఫస్ట్ లుక్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు మాకెంతో ఇష్టమైన దర్శకులు వి వి వినాయక్ గారు మా చిత్ర సాంగ్‌ని విడుదల చేయడంతో ఎంతో హ్యాపీగా ఉంది. ఆయన ఆశీస్సులు మాకు అందించినందుకు.. ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. మా మూవీలో రవిప్రకాష్, శివ కుమార్ అద్భుతంగా నటించారు. ఇందులోని ప్రతి క్యారెక్టర్ ఆకట్టుకునేలా ఉంటుంది. ఇప్పటి వరకు రాని సరికొత్త పాయింట్‌తో సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా ఈ సినిమాను రూపొందించాము. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిత్ర టీమ్ అంతా వి వి వినాయక్‌కు ధన్యవాదాలు తెలుపుతూ.. సినిమా సక్సెస్‌పై నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756